


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 106, పేజీలు - 08

ఆదివారం, సెప్టెంబర్ 21, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక HYDERABAD




# విదేశాలపై ఆధారపడటమే అతిపెద్ద శత్రువు

- పరాధీనతే మన నిజమైన శత్రువు అన్న ప్రధాని మోదీ
- ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం అని స్పష్టం
- విదేశీ షిప్పింగ్‌పై ఏటా రూ.6 లక్షల కోట్ల భారీ వ్యయం
- మన రక్షణ బడ్జెట్‌కు సమానమైన మొత్తమని వెల్లడి
- కాంగ్రెస్ విధానాలతోనే షిప్పింగ్ రంగం కుప్పకూలిందని విమర్శ



**భావనగర్ (ప్రశ్న న్యూస్)** ప్రపంచ వేదికపై భారత్‌కు ఎలాంటి పెద్ద శత్రువు లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లోని భావనగర్‌లో జరిగిన ఒక భారీ సభలో అన్నారు. విదేశాలపై ఆధారపడటమే భారత దేశానికి అతి పెద్ద శత్రువని ఆయన చెప్పారు. స్వావలంబన లేకపోవడం భారత దేశానికి అత్యంత ప్రమాదకరమని, దానిని ఓడించడానికి దేశ ప్రజలందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "ప్రపంచంలో మనకు ఎలాంటి పెద్ద శత్రువు లేదు. మనకు ఏదైనా శత్రువు ఉందంటే, అది ఇతర దేశాలపై మనం ఆధార పడటమే. ఇదే మన అతిపెద్ద శత్రువు. మనం కలిసి ఈ శత్రువును, ఈ ఆధార పడటం అనే శత్రువును ఓడించాలి" అని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. కేవలం ఆర్థికపరంగానే కాకుండా స్వావలంబన, జాతీయ గౌరవం, ఆత్మగౌరవం, భద్రతకు కూడా చాలా ముఖ్యమని ప్రధాని నొక్కి చెప్పారు. విదేశాలపై ఆధార పడటం ఎంత ఎక్కువగా ఉంటే దేశ వైఫల్యం కూడా అంతే ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్ కావాలని ఇది

2లో..

# హెచ్ 1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

- భారతీయులకు మరో షాక్ ఇచ్చిన ట్రంప్




**న్యూయార్క్ (ప్రశ్న న్యూస్)** ఇండియా మీద తన అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్, టారిఫ్‌లతో సహా అన్ని రకాలుగా ఇండియన్స్‌ని ఇబ్బంది పెట్టడానికి రెడీ అవుతున్నారు. ఈక్రమంలో తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలని కలలు కనే భారతీయులకు భారీ షాక్ ఇచ్చారు ట్రంప్. హెచ్ 1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ వీసాలు బాగా చదువుకున్న విదేశీ ఉద్యోగుల కోసం ఉద్దేశించినవి. అయితే ఈ వీసాల విషయంలో కొన్ని మార్పులు చేయాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. హెచ్-1బీ వీసా దరఖాస్తుల ఫీజును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ తీసుకున్న కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయాన్ని టెక్ కంపెనీలు వ్యతిరేకించవని నేను భావిస్తున్నాను వారు చాలా సంతోషిస్తారు అని నేను అనుకుంటున్నాను అన్నారు. ఇక మీదట అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు ఇతర

2లో..

## రాష్ట్రంలో చెత్త రాజకీయాలను
# పూర్తిగా ప్రక్షాళన చేస్తాం

- పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం
- మాచర్లలో ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం
- నా వంటి నాయకులు కూడా పల్నాడు రాలేని పరిస్థితి ఉండేదని వ్యాఖ్య



**పల్నాడు (ప్రశ్న న్యూస్)** గతంలో మాచర్లలో చాలా అరాచకాలు చేశారు. వారందరికీ జాగ్రత్తగా ఉండాలని పల్నాడు గడ్డ పై నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరికలు జారీ చేశారు. మాచర్లలో ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని కఠినంగా హెచ్చరించారు. మాచర్లలో గతంలో ప్రజాస్వామ్యం లేకపోవడం, అరాచకాలు జరగడం వంటి సమస్యలు ఉండేవని, ఇప్పుడు ఎవరైనా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు వచ్చాయన్నారు. రాయలసీమలో ముఠాలను తొలగించినట్లుగా, పల్నాడులో రౌడీయిజం అంతు చూస్తామన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడతామని భరోసా ఇచ్చారు. 'సూపర్ సిక్స్' పథకాల అమలు చేస్తున్నామని ఒకేసారి రూ.12 వేల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేశామని గుర్తు చేశారు. ఆడబిడ్డల సంక్షేమం

2లో..

## ఢిల్లీలో 100కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు

- స్కూళ్లను ఖాళీ చేయించి రంగంలోకి దిగిన పోలీసులు
- 'టెర్రరైజర్స్111' గ్రూపు పనేనని అనుమానం
- అంతా తనిఖీ చేసి ఉత్త బెదిరింపులేనని నిర్ధారణ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశ రాజధాని ఢిల్లీ శనివారం ఉదయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నగరంలోని 100కు పైగా పాఠశాలలకు ఏకకాలంలో బాంబు బెదిరింపులు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ-మెయిల్ ద్వారా వచ్చిన ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులు వెంటనే పాఠశాలలను ఖాళీ చేయించి, విస్తృత తనిఖీలు చేపట్టారు.

2లో..

## ఎవరూ స్పేస్ ఇవ్వరు..
# తొక్కుకుంటూ వెళ్లడమే

- కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన తనకు లేదని స్పష్టత
- చింతమడకలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటానని వెల్లడి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చన్నారు కవిత. రాజకీయాల్లో అవకాశాలు ఎవరూ ఇవ్వరని తొక్కుకుంటూ వెళ్లాలని చెప్పుకొచ్చారు. జాగృతి కార్యాలయంలో ఆల్మట్టి ఎత్తు పెంపుపై మీడియాతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా రాజకీయలపై మాట్లాడారు. ఎంతమంది జై బీసీ అంటే అంత త్వరగా బీసీలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీలో తనకు జరిగిన ఇబ్బందులపై సీఎం ఏమన్నారో

2లో..

## హెచ్-1బీ ఫీజు పెంపు
# తెలంగాణకు నష్టం

- భారతీయ టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న మంత్రి
- ట్రంప్ నిర్ణయంపై కేంద్రం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీత
- అమెరికా టెక్ కంపెనీలు ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు అమెరికా షాక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అమెరికా హెచ్-1బీ వీసా నిబంధనల్లో మళ్లీ మార్పులు చేసింది. లక్ష డాలర్ల జీతం ఉంటేనే హెచ్-1బీ వీసా అని తెలిపింది. ఇంతకుముందు వరకు హెచ్-1బీ వీసాలమీద ఉన్న లాటరీ సిస్టమ్‌ని అమెరికా తీసేసింది. ఈ నిర్ణయం భారత్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. అంతేకాదు టెక్ సంస్థలకు పెనుభారంగా మారనుంది. ఈ అంశంపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అమెరికాలో చాలా మంది ఉన్నారని వారందరికీ తీవ్ర నష్టం అని అన్నారు. భారత్ ప్రభుత్వం అమెరికాతో చర్చించి ఐటీ ఉద్యోగులపై భారం పడకుండా

2లో..

## కేంద్రం, రాష్ట్రాల్లోనూ జెన్ జెడ్
# ఉద్యమాలు తప్పవు

- మోదీ, రేవంత్‌లను హెచ్చరించిన కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** యువత ఆకాంక్షలను విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు? ఎవరేం కట్టుకుంటున్నారు అనే అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధాని నరేంద్ర మోదీ విజయం సాధించారని

2లో..

## మహిళలను మహాలక్ష్మిలుగా
# చూడటం మా ప్రభుత్వ లక్ష్యం

- హైదరాబాద్‌లో మహిళలకు రూ. 41.51 కోట్ల వడ్డీ లేని రుణాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాలకు 41.51 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు అందించింది. శనివారం రోజున జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్‌గూడలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్‌లు మహిళల సంఘాలకు చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళా స్వయంసహాయక సంఘాల కోసం వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ చేస్తున్నట్టుగా తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తుందని తెలిపారు. పెట్టుబడుల కోసం మహిళలు వడ్డీ



వ్యాపారుల వద్ద నుంచి అధిక వడ్డీకి డబ్బు తెచ్చుకొని, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇక నుంచి వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్లాల్సిన పని లేదు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు.

2లో..

## ప్రకృతిని ఆరాధించే
# గొప్ప వేడుక బతుకమ్మ

- తెలంగాణ ఆడబిడ్డలందరికీ రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు,

2లో..

## హైదరాబాద్‌లో మరోసారి
# డ్రగ్స్ కలకలం

2లో..

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.12 కోట్ల సరకు స్వాధీనం



ప్రజాప్రశ్న

హైదరాబాద్ ఆదివారం 21, సెప్టెంబర్ 2025

# విదేశాలపై ఆధారపడటమే అతిపెద్ద శత్రువు

ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సులకు అవసరమని మోదీ పేర్కొన్నారు. మనం ఇతరులపై ఆధారపడి ఉంటే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని మోదీ అన్నారు. 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును ఇతరుల చేతిలో పెట్టలేమని దేశ అభివృద్ధి కోసం మన సంకల్పాన్ని ఇతరుల మీద ఆధార పడటంపై వదిలివేయలేమని అన్నారు. భవిష్యత్ తరాల భవిష్యత్తును ప్రమాదంలో పెట్టలేమని చెప్పుకొచ్చారు. వందల బాధలకు ఒకే ఒక ఔషధం ఉందన్నారు. అదే స్వావలంబన భారత్ అని మోదీ చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశ పారిశ్రామిక, వాణిజ్య సామర్థ్యాన్ని పెంచడంలో వరుసగా కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ రెండు విధాలుగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. మొదటిది దశాబ్దాలపాటు భారత దేశాన్ని ప్రపంచ మార్కెట్ నుంచి వేరుచేసిన "లైసెన్స్-కోటా రాజ్" అని, ఆ తర్వాత ప్రపంచీకరణ యుగం వచ్చినప్పుడు దిగుమతులపై ఎక్కువగా ఆధారపడటమని చెప్పుకొచ్చారు. భారత్‌కు సామర్థ్యానికి కొరత లేదని కానీ స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ భారత దేశ సామర్థ్యాలను పూర్తిగా విస్మరించిందని ట్రంప్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి ఆరు, ఏడు దశాబ్దాలు గడిచినా భారత్‌కు దక్కాల్సిన విజయం దక్కలేదన్నారు. చాలా కాలం కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని లైసెన్స్-కోటా రాజ్‌లో చిక్కుకుని, ప్రపంచ మార్కెట్ నుంచి వేరు చేసిందన్నారు. ఆ తర్వాత ప్రపంచీకరణ వచ్చినప్పుడు కేవలం దిగుమతులు చేసుకోవడంపైనే దృష్టి పెట్టిందని ఇది దేశ యువతకు భారీ నష్టం కలిగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలు భారతదేశ నిజమైన బలాన్ని ప్రపంచానికి తెలియకుండా చేశాయని మోదీ ఆరోపించారు. ఈ సందర్భంగానే మోదీ భావనగర్‌లో రూ.34,200 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, ప్రారంభోత్సవాలు చేశారు. వీటిలో సముద్ర, ఇంధన, ఆరోగ్యం, రవాణా మరియు పట్టణ రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు కూడా ఉన్నాయి.

# హెచ్ 1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

దేశాల నిపుణులను విధుల్లో నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసా మీద సంవత్సరానికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంది. ట్రంప్ తాజాగా తీసుకువచ్చిన హెచ్1బీ వీసా విధానం ఇండియాతో పాటుగా చైనా మీద కూడా తీవ్ర ప్రభావం చూపునుంది అంటున్నారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం గురించి యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇకపై ప్రతి హెచ్1బీ వీసా మీద సంవత్సరానికి లక్ష డాలర్లు ఫీజు విధించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం గురించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు సమాచారం అందించినట్లు చెప్పుకొచ్చారు. అలానే ఇకపై కంపెనీలు ట్రైనింగ్ ఇవ్వదలుచుకుంటే అమెరికాలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టాలు తీసుకున్న అమెరికన్స్‌కు ఇవ్వాలని సూచించారు. అమెరికా పౌరుల ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని విదేశాల నుంచి తీసుకురావడం మానుకోవాలని ఆయన సూచించారు. టెక్ కంపెనీలు తమకు కావాల్సిన నైపుణ్యం ఉన్న ఉద్యోగులను విదేశాల నుంచి రప్పించడానికి ఈ వీసాలు మంజూరు చేస్తాయి. అమెరికాలో తగినంత మంది ఉద్యోగులు లేనప్పుడు ఇతర దేశాల నుంచి టాలెంట్ ఉన్న వాళ్లని రప్పించుకునేవారు. కానీ ఇప్పుడు ఈ ప్రోగ్రాం ద్వారా తక్కువ జీతానికి పనిచేసే వాళ్ళు వస్తున్నారని విమర్శలు ఉన్నాయి. చాలామంది కేవలం 60 వేల డాలర్ల జీతానికే పనిచేయడానికి సిద్ధంగా ఉంటున్నారని అంటున్నారు. ఇది అమెరికా టెక్నాలజీ ఉద్యోగులకు ఇచ్చే జీతం కంటే చాలా తక్కువ. సాధారణంగా అమెరికాలో టెక్ ఉద్యోగులకు లక్ష డాలర్ల కన్నా ఎక్కువగా ఉంటుంది. హెచ్1బీ వీసా ప్రోగ్రాం 1990లో మొదలైంది. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ (ఎస్‌టీఈఎం) వంటి రంగాల్లో డిగ్రీ ఉన్నవాళ్ళకి ఈ వీసాలు ఇస్తారు. ఈ రంగాల్లో ఉద్యోగాలు దొరకడం కష్టం కాబట్టి, విదేశీయులను రప్పించుకుంటారు. అయితే దీనివల్ల కంపెనీలు తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటున్నాయని విమర్శకులు అంటున్నారు. కార్మికులకు తగిన రక్షణ కూడా ఉండటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెలానియా ట్రంప్ కూడా ఒకప్పుడు హెచ్ 1బీ వీసా మీద అమెరికా వచ్చారు. ఆమె 1996లో మోడల్‌గా పనిచేయడానికి ఈ వీసా పొందారు. ఆమె స్లోవేనియాలో జన్మించారు. ప్రతి సంవత్సరం 85,000 హెచ్1బీ వీసాలను లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు. ఈ సంవత్సరం అమెజాన్ కంపెనీకి ఎక్కువగా హెచ్1బీ వీసాలు వచ్చాయి. ఆ కంపెనీకి 10,000 కంటే ఎక్కువ వీసాలు దక్కాయి. తర్వాత టాటా కన్సల్టెన్సీ, మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్ కంపెనీలు ఉన్నాయి. హెచ్1బీ ఉద్యోగులు ఎక్కువగా కాలిఫోర్నియాలో ఉన్నారని యూసీఐఎస్ తెలిపింది.

# రాష్ట్రంలో చెత్త రాజకీయాలను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం

కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. "విద్యార్థినులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. అందరు పిల్లలకు 'తల్లికి వందనం' అమలు చేశాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' ద్వారా ఆదుకుంటున్నాం" అని పేర్కొన్నారు. పింఛన్ల రూపంలో ఏడాదికి రూ.34 వేల కోట్లు విడుదల చేస్తున్నామని, డీఎస్సీ ద్వారా 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, ముున్ముందు 10 లక్షల ఉద్యోగాలు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ంపేదరికం లేని సమాజ నిర్మాణమే మా ధ్యేయమని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నందున జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు నిజమైన దసరా, దీపావళి వచ్చాయని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు.

"చెత్త తీస్తేనే సరిపోదు, మనసుల్లో చెత్తను కూడా పూర్తిగా తొలగించాలి" అని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వేసి, దానిపై పన్ను విధించిందని ఆరోపించారు. మేం అధికారంలోకి రాగానే పన్ను తొలగించామని, అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా 'లెగసీ వేస్ట్' పూర్తిగా తొలగిస్తామని ప్రకటించారు. స్వచ్ఛ వాహనాలు ప్రజల ఇంటికి వచ్చి, పాత వస్తువులు తీసుకుని నిత్యవసరాలు అందిస్తామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, రాష్ట్రాన్ని 'ప్లాస్టిక్ ఫ్రీ'గా మార్చుతామని చెప్పారు. "చెత్త తొలగించడంతో పాటు చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం" అని కట్టుబాటు పని చేస్తామని ప్రకటించారు. 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని పిలుపునిచ్చారు."నా లక్ష్యం ఒక్కటే, అందరికీ ఆదాయం పెరగాలి" అని చంద్రబాబు చెప్పారు. 'వాట్సాప్ గవర్నెన్స్' ద్వారా పనులు వెంటనే పూర్తవుతాయని, 730 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. త్వరలో 'సంజీవని' కార్యక్రమం ప్రవేశపెట్టి, అందరికీ రూ.2.5 లక్షల బీమా, పేదలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తామని ప్రకటించారు. ఇంటి వద్దే వైద్యం అందేలా చూస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027 కల్లా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. మాచర్లకు సమీపంలో నాగార్జున సాగర్ ఉన్నప్పటికీ తాగునీరు సమస్యగా ఉందని, నదుల అనుసంధానం ద్వారా అందరికీ సాగు, తాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ ఏడాది 94 శాతం ప్రాజెక్టుల్లో జలకళ కనిపిస్తోందని, కేంద్రంతో మాట్లాడి 'మిర్చి బోర్డు' తీసుకురావడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. వ్యవసాయంలో పురుగు మందుల వాడకం తగ్గించాలని సూచించారు. మాచర్లకు 100 పడకల ఆసుపత్రి మంజూరు చేస్తున్నామని, ఇతర నియోజకవర్గాల్లో కూడా ఆస్పత్రుల ఏర్పాటుపై దృష్టి సారిస్తామని ప్రకటించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో 100కి పైగా

# స్కూళ్లకు బాంబు బెదిరింపులు

చివరకు ఇవన్నీ ఉత్తి బెదిరింపులేనని తేలడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం 6:10 గంటల సమయంలో 'టెర్రరైజర్స్111' అనే గ్రూపు నుంచి పలు పాఠశాలలకు ఈ-మెయిల్స్ అందాయి. 'మీ భవనంలో బాంబులు పెట్టాం స్పందించకపోతే విపత్తు తప్పదు' అనే సబ్జెక్ట్‌తో ఈ మెయిల్స్ పంపారు. గతంలోనూ ఇదే గ్రూపు నుంచి ఇలాంటి బెదిరింపులు వచ్చినట్లు పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ సమాచారం అందిన వెంటనే ఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళాలు రంగంలోకి దిగాయి.

ద్వారకలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్), కృష్ణా మోడల్ పబ్లిక్ స్కూల్, సీఆర్‌పీఎఫ్ పబ్లిక్ స్కూల్, నజఫ్‌గఢ్‌లోని మాతా విద్యా దేవి పబ్లిక్ స్కూల్‌తో పాటు అనేక పాఠశాలలకు బృందాలు చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా విద్యార్థులను, సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాఠశాల ప్రాంగణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. "మేము స్కూళ్లలో పూర్తిస్థాయిలో సోదాలు నిర్వహించాం.

ఎలాంటి ప్రమాదకర వస్తువులు దొరకలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురై పాఠశాలల వద్దకు చేరుకోవడంతో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకే ఈ బెదిరింపులకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ-మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై దర్యాప్తు ప్రారంభించారు.

# ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లడమే

తెలియదన్నారు. కానీ పార్టీలో ఇబ్బందులు పెట్టారని తెలంగాణ ప్రజలకు తెలుసని వివరించారు. అయితే తను అంటే రేవంత్ రెడ్డి భయపడుతున్నారేమో అని సందేహం వ్యక్తం చేశారు. తనను కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంప్రదించలేదని తనకు ఆ పార్టీలో చేరే ఉద్దేశం కూడా లేదని పేర్కొన్నారు. అసలు ఆ పార్టీ తెలంగాణలో మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. హరీష్ రావు మీడియా, బీఆర్ఎస్ సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా దాడి చేస్తున్నాయని తెలిపారు. గతేడాది రాజకీయ కారణాలతో బతుకమ్మను జరుపుకోలేకపోయామన్నారు. ఇప్పుడు జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు హాజరు అవుతున్నట్టు ప్రకటించారు. సొంత ఊరు నుంచి ఆహ్వానం వచ్చింది కాబట్టే చింతమడకకు బతుకమ్మ ఉత్సవాలకు వెళ్తున్నట్టు వెల్లడించారు. చింతమడకకు వెళ్లడాన్ని రాజకీయ కోణంలో చూస్తారని తెలుసని అభిప్రాయపడ్డారు. కృష్ణానది సగం తెలంగాణకు ప్రాణదాయనిగా ఉందన్నారు కవిత. ఉమ్మడి ఏపీలో కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా కోసం పోరాటం చేశామని గుర్తు చేశారు. ఉమ్మడి ఏపీలో కేసు వేస్తేనే స్టే వచ్చిందని వివరించారు. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచడానికి లక్షా 30వేల ఎకరాలు సేకరించడానికి సిద్ధమైందని ఆందోళన వ్యక్తం చేశారు. 5 మీటర్ల ఎత్తు పెంచి 100 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవాలని కర్ణాటక ప్రభుత్వం భావిస్తోందన్నారు. అదే జరిగితే కృష్ణా నదిలో తెలంగాణ ప్రాంతం వాళ్ళు క్రికెట్ ఆడుకోవడం తప్ప చేసేది ఏం లేదని ఎద్దేవా చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచాలని తీసుకున్న నిర్ణయంపై మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపిందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో రెండు జిల్లాలు మునుగుతాయని అక్కడి సీఎం స్పష్టంగా చెప్పారన్నారు. తెలంగాణ సీఎంకు మాత్రం మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న విషయం ఎందుకు తెలియటం లేదో అర్థం కావడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలు గమనించాలని సూచించారు. పాలమూరు పులిబిడ్డ రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు, కృష్ణా నది ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు కవిత. కాంగ్రెస్ సుప్రీం సోనియాగాంధీతో కర్ణాటక సీఎం సిద్ద రామయ్యకు ఫోన్ చేయించి ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని ఆపాలని కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో కృష్ణా నది బోర్డు మీటింగ్ ఉందని ఈ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సీఎం పాల్గొని ఆల్మట్టికి వ్యతిరేకంగా వాదనలు వినిపించాలన్నారు. అవసరం లేని వాటికి సుప్రీంకోర్టుకు వెళ్తున్న రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఏం చేస్తారో చూడాలన్నారు. గ్రూప్-1 విషయంలో అవసరం లేకపోయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం డివిజన్ బెంచికి వెళ్ళిందని కవిత గుర్తు చేశారు. అల్మట్టిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లకపోతే జాగృతి తరపున సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. అల్మట్టి విషయంలో రేవంత్ రెడ్డి పాలమూరు పులినా.? పేపర్ పులినా అనేది తేలుతుందన్నారు. బనకచర్లపై సుప్రీంకోర్టుకు వెళ్తామన్నట్లుగానే అల్మట్టిపై కూడా వెళ్తామని పేర్కొన్నారు. గోదావరి నీళ్లను చంద్రబాబుకు రేవంత్ రెడ్డి అప్పగించారని పునర్విమర్శలు చేశారు. ఏపీ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఆదిత్య నాథ్ దాస్‌ను తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుగా పెట్టుకోవడంతోనే ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ఆదిత్య నాథ్ దాస్‌కు తెలంగాణ మీద ఎందుకు ప్రేమ ఉంటుందని కవిత ప్రశ్నించారు. ఆ అధికారిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో తెలంగాణ మీద ఉన్న ప్రేమను నిరూపించుకోవాలి ముఖ్యమంత్రికి సవాల్ చేశారు. అల్మట్టి ఎత్తు పెంపు నిర్ణయం కాలేదని చెప్పటం అబద్ధమన్నారు. కర్ణాటక ప్రభుత్వం కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని రూ.70 వేల కోట్లను కూడా దశల వారీగా విడుదల చేయనుందన్నారు. భూసేకరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేశారని పేర్కొన్నారు. అయినా కూడా నిర్ణయం కాలేదని చెబుతున్నారంటే మహబూబ్ నగర్ వాసులకు సీఎం ద్రోహం చేస్తున్నట్టేనన్నారు. బీసీల విషయంలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కవిత. ఇప్పటి వరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదన్నారు. రిజర్వేషన్ల విషయాన్ని పట్టించుకోకపోతే జాగృతి ఆధ్వర్యంలో మంత్రులు, సీఎం ఇళ్లను ముట్టడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పదవి వద్దని స్పీకర్ ఫార్మాట్ లోనే రాజీనామా చేశానని గుర్తు చేశారు. ఛైర్మన్ డిలే చేస్తున్నారని మళ్లీ రాజీనామా ఇవ్వమంటే ఇస్తానన్నారు. గత ప్రభుత్వం దసరాకు బతుకమ్మ పేరుతో చీరలు ఇచ్చిందని కవిత గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయితే రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని చెప్పారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ పేరు పెట్టొద్దని రిక్వస్ట్ చేశారు. బతుకమ్మ పేరునే కొనసాగించాలని లేకపోతే తెలంగాణ ఆడబిడ్డ పేరు పెట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. దశలవారీగా పేర్లు మారుస్తూ తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారన్నారు.

## హెచ్-1బీ ఫీజు పెంపు

# తెలంగాణకు నష్టం

చర్యలు తీసుకోవాలని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

### ట్రంప్ నిర్ణయంపై కేంద్రం సైలెంట్‌గా ఉండటం సరికాదు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసా ఛార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయం తెలంగాణకు తీవ్ర నష్టం చేకూరుతుంది అని అన్నారు. హెచ్-1బీ వీసా పై చార్జీలు అమెరికా పెంచడాన్ని తెలంగాణ ప్రభుత్వం ఖండిస్తుంది అని అన్నారు. హెచ్-1బీ వీసా పై ట్రంప్ నిర్ణయం వల్ల తెలంగాణ యువతకు తీవ్రమైన నష్టం కలిగిస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. భారత దేశానికి నష్టం జరిగేలా అమెరికా నిర్ణయాలు ఉంటున్నాయి అని ధ్వజమెత్తారు. చిన్న చిన్న వ్యాపారాలు నడిపిస్తున్న వారికి అమెరికా నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకుంటుంది అని మండిపడ్డారు. అమెరికా నిర్ణయాల పై భారత ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుంది? 1లక్ష డాలర్లు కట్టాలని అమెరికా రూల్ తెస్తే అమెరికాలో ఇండియా కంపెనీలకు తీవ్రమైన నష్టం. హెచ్-1బీ వీసా లో మొదటి స్థానంలో ఇండియా, తర్వాత చైనా ఉంది. ట్రంప్ నిర్ణయాల పై కేంద్ర ప్రభుత్వం సైలెంట్ గా ఉండటం కరెక్ట్ కాదు'అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

### అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

'అమెరికా నిర్ణయాల వల్ల మన దేశ పౌరులకు నష్టం జరిగినా ఎందుకు ఒత్తిడి తేవడం లేదు. హెచ్-1బీ వీసా దారులకు తాత్కాలిక ఉపశమనం కలిగే విధంగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి'అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. 'తెలంగాణ రాష్ట్రం నుంచి అమెరికాలో చాలా మంది ఉన్నారు, ఇక్కడ కుటుంబాలు వాళ్ళు పంపించే మనీ పైనే ఆధారపడి జీవిస్తున్నాయి. టీసీఎస్ లక్ష మంది, విప్రో 80 వేలు, ఇన్ఫోసిస్ 60 వేలు అమెరికాలో ఉన్నారు. ట్రంప్ నిర్ణయం టాలెంట్‌కు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం అంటూ అక్కడ వ్యాపారవేత్తలు వ్యతిరేకిస్తున్నారు. ట్రంప్ నిర్ణయం పై కేంద్ర ప్రభుత్వం దౌత్యపరంగా నిర్ణయాలు తీసుకోవాలి'అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. 'దౌత్యపరంగా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే ఇండియాకు నష్టం జరుగుతుంది. ట్రంప్ నిర్ణయం వల్ల తెలుగు రాష్ట్రాలకు పెద్ద ప్రమాదం పొంచివుంది. అమెరికా వెళ్ళాలి అనే యువతకు ట్రంప్ నిర్ణయం పెనుభారంగా మారనుంది. ట్రంప్ నిర్ణయం వల్ల ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం పడుతుంది. రియల్ ఎస్టేట్, బంగారం కొనుగోలు, ఇతరుల రంగాల్లో భారం పడుతుంది. ట్రంప్ నిర్ణయం పట్ల కేంద్రం మోడీ మౌనం వెనుక ఉన్న అంతర్యం ఏంటి?. మోడీ - ట్రంప్ స్నేహం బాగుంది అంటారు కానీ ఈ నిర్ణయాలు ఏంటో చెప్పాలి. చిన్న, మధ్యతరగతి కంపెనీల గురించి కేంద్రం ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలి. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి'అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు.

### ట్రంప్ మర్మం ప్రియమిత్రుడు మోడీకే తెలియాలి

'అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు ప్రధాని మోడీకి తప్ప ఎవరికీ అర్థం కాదు. హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్ల రుసుం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై కేంద్రం ఎందుకు మౌనం పాటిస్తోంది.? దీని వెనుకున్న మరమ్మేంటి..?' అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నిలదీశారు.'హెచ్-1బీ వీసాలు పొందే దేశాల్లో మనదే మొదటి స్థానం. ఆ ప్రభావం మనపైనే ఎక్కువగా ఉంటుంది. అయినా ముందస్తుగా అమెరికాతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. కనీసం ప్రస్తుతం ఉన్న అమెరికాలో ఉన్న హెచ్- 1బీ వీసాదారులకు మినహాయింపులను సాధించడంలోనూ కేంద్రం విఫలమయ్యింది. భారత్ కు నష్టం చేకూర్చేలా ట్రంప్ ఇప్పటికే 50 శాతం టారిఫ్ విధించారు. ఇప్పుడేమో హెచ్- 1బీ వీసా ఫీజును పెంచారు. అయినా ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదు.?'అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిలదీశారు.

### ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

'ప్రధాని నరేంద్రమోడీ, విదేశాంగ మంత్రి ఈ సమస్యను నేరుగా అమెరికాతో చర్చించాలి. ఇప్పటికే ఉన్న హెచ్-1బీ వీసాదారులకు తాత్కాలిక మినహాయింపు కల్పించడంపై దృష్టి సారించాలి. భారతీయ ఐటీ నిపుణులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. రెమిటెన్స్ పై ఆధారపడే కుటుంబాలు, సంస్థల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి'అని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. 'ట్రంప్ నిర్ణయం వల్ల అధికంగా ప్రభావం పడే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి లేఖ రాస్తాం. రాష్ట్రాల హక్కులను హరించడంలో బిజీగా ఉన్న కేంద్రానికి ఈ విషయంలో మన భారతీయుల గురించి ఆలోచించే తీరిక లేదు. సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకుండా ఇది మన మంచికే అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరం.రాజ్యాంగం ప్రకారం భారతదేశం అంటే రాష్ట్రాల సమూహం. కానీ కేంద్రానికి మాత్రం బీజేపీ అధికారంలో ఉన్న వాటినే రాష్ట్రాలుగా పరిగణిస్తుంది. ఏ విషయంలోనూ తెలంగాణను రాష్ట్రంగా పరిగణించడం లేదు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం'అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# కేంద్రం, రాష్ట్రాల్లోనూ జెన్ జెడ్ ఉద్యమాలు తప్పవు

ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను ప్రధాని మోదీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలి కానీ మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని హితవు పలికారు. శనివారం ముంబైలో జరిగిన "ఎన్డీటీవీ యువ 2025 - ద ముంబై ఛాప్టర్ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. జెన్ జెడ్ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర అంశాలపై మాట్లాడారు.

### డిజిటల్ మీడియాకు మాత్రమే జెన్ జెడ్ పరిమితం కావొద్దు..

ప్రస్తుత యువతరం (జెన్ జెడ్) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దని, సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. జెన్ జెడ్ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను ఆయన హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచారని పేర్కొన్నారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందని, ఇదే జెన్-జీ పవర్ అన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని.. రాజకీయాలు మీ భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, మీరే రాజకీయాలను ఎందుకు నిర్ణయించలేరు? అని యువతకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

### యువరక్తంతో ఉరకలేస్తున్న భారతదేశం

ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారత్ మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందన్నారు కేటీఆర్. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానమే. అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు. కానీ 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లు అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగింది. నేడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లకు చేరితే మనది కేవలం 2,700 డాలర్లే అన్నారు. చైనా అమెరికా, యూరప్‌లతో పోటీపడితే, భారత్ మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతోంది" అన్నారు.

### అణుబాంబు దాడి జరిగినా జపాన్ ఎదిగింది..

అణుబాంబు దాడితో నాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించింది. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా ఆ దేశం కుంగిపోలేదు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగింది. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కేటీఆర్ వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ (టీ హబ్) హైదరాబాద్‌లో ఉంది. కేవలం 10 ఏళ్లలోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, భారత్‌లోని మిగతా రాష్ట్రాలు ఎందుకు చేయలేకపోయాయని కేటీఆర్ ప్రశ్నించారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారు అమెరికా కంపెనీలకు సీఈవోలు అయితే సంతోషిస్తాం కానీ దేశంలో ఒక్క ప్రపంచ స్థాయి ఆవిష్కరణ కూడా రాలేదని పట్టించుకోవడం లేదు. దేశంలోని 38 కోట్ల జెన్ జెడ్ యువత సరికొత్త ఆలోచనలతో ప్రపంచ గతిని మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేయాలి.

### తెలంగాణలో ఆర్ఆర్ఆర్ పరిపాలన

ప్రస్తుతం తెలంగాణలో రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ (ఆర్ఆర్ఆర్) నడుస్తోందన్నారు కేటీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు పోల్చి చూసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌ను గెలిపించుకోనందుకు రిగ్రెట్ అవుతున్నారు. త్వరలోనే అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడే (రివోల్ట్) అవకాశం ఉందన్నారు.

## ప్రకృతిని ఆరాధించే

# గొప్ప వేడుక బతుకమ్మ

కష్టసుఖాలను కలిసి పంచుకునే వారి సామూహిక జీవన విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆడపడుచులందరూ ఈ పూల పండుగను ఆడపడుచులందరూ సంతోషంగా, కలిసికట్టుగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అని అన్నారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

## హైదరాబాద్‌లో

# మరోసారి డ్రగ్స్ కలకలం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డ్రగ్స్ స్మగ్లింగ్‌కు చెక్‌పెట్టారు అధికారులు. మరో భారీ ఆపరేషన్‌ను అధికారులు విజయవంతంగా నిర్వహించారు. దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ మహిళా ప్రయాణికురాలి వద్ద భారీ మొత్తంలో హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ రేవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు అనుమానం వచ్చి మహిళను అదుపులోకి తీసుకుని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రూ.12 కోట్లకు పైగా విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని ఆమె లగేజీలో గుర్తించి గుర్తించి సీజ్ చేశారు. కోట్ల రూపాయల విలువ చేసే గంజాయిని ఆమె విమానంలో ఎలా తీసుకువచ్చిందా అని షాకవడం అధికారుల వంతయింది.

### బాగా శుద్ధి చేసిన గంజాయి స్మగ్లింగ్

అంతర్జాతీయ డ్రగ్ మాఫియాతో సంబంధాలున్నాయన్న అనుమానంతో అధికారులు ఆమెను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. గోల్డ్, గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్ కోసం కొత్త మార్గాలు ఎంచుకుంటున్న వేళ, విమాన ప్రయాణాల్లో పెద్ద ఎత్తున మాదకద్రవ్యాల రవాణా కేసులు పెరిగిపోతున్నాయి. ఈ ఘటనపై అధికారులు కేసు నమోదు చేసి, మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. దితురాలితో పాటు ఈ రవాణా వెనుక ఉన్న ముఠా గురించి సమాచారం వెలికితీసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

### ఇటీవల 3.8 కేజీల బంగారం స్వాధీనం

ఇటీవల శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రెండు రోజుల్లో వేర్వేరు బ్యాగులలో 3.8 కేజీల బంగారం లభ్యం కావడం కలకలం రేపింది. ఏపీలోని అన్నమయ్య జిల్లాకు చెందిన ఓ వ్యక్తి, కడపకు చెందిన ఓ వ్యక్తి బంగారం స్మగ్లింగ్ చేద్దామని ప్రయత్నించారు.

కానీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం చేయడంతో దొరికిపోతామనే భయంతో బ్యాగులు అక్కడే వదిలేసి నిందితులు వెళ్లిపోయారు. సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించిన అధికారులు మొత్తం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. రూ.3.6 కోట్ల విలువైన బంగారం ఒకరు లగేజీలో పెడితే, మరొకరు ఐరన్ బాక్సులో దాచి స్మగ్లింగ్ చేయాలని చూసి దొరికిపోయాడు.

## మహిళలను మహాలక్ష్మిలుగా

# చూడటం మా ప్రభుత్వ లక్ష్యం

ఈరోజు 41.51 కోట్లు రుణాలను అందజేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 8,130 మహిళలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మొదటి ఏడాదిలోనే 21,632 కోట్లను అందించి రికార్డు సృష్టించామని చెప్పారు. హైదరాబాద్‌లో మహిళల వ్యాపారాల కోసం శిల్పారామంలో వంద దుకాణాలను కేటాయించామని చెప్పారు.

మహిళా సంఘాల ద్వారా ఇప్పటికే 150 బస్సులు ఆర్టీసీకి లీజుకు ఇచ్చామని భట్టి తెలిపారు. త్వరలో మరో 450 బస్సులు ఇస్తామని చెప్పారు.
మహిళలను మహాలక్ష్మిలుగా చూడటం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. ఇప్పటివరకు 222.50 కోట్ల ప్రయాణాలు ఉచితంగా జరిగాయని, మహిళలకు 7,000 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు.

# బోయిన్ పల్లి డివిజన్ పై ఫోకస్ ఎంపీ ఈటెల

-మీకెకాదు మాకు కూడా వాస్తు వర్తిస్తుంది:ఈటెల

-ఇక ముందు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పై పూర్తి స్థాయిలో పర్యటనా

-నెలకు రెండు సార్లు కూకట్పల్లి నియోజకవర్గం గల్లీ గల్లీ పాదయాత్ర

-ఎంపీ నిధులు కూకట్పల్లి వాటర్ డిపార్ట్మెంట్ కి రెండు కోట్లు విడుదల

- యుద్ధప్రాతిపదికన ఇరవై లక్షల రూపాయలు మంజూరు ఓల్డ్ బోయిన్ పల్లిలో ఖర్చు చేయాలని ఈటెల

-డివిజన్లో నిన్న ఉదయం 11 నుంచి 2 వరకు పాదయాత్ర చేసి,ప్రజల సాధకబాధకాలు అడిగి తెలుసుకున్న ఎంపీ ఈటెల రాజేందర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మనస్సులో ఏదైనా అనుకుంటే చాలు దాన్ని సాధించే వరకు వదిలే ప్రసక్తే లేదంటారు.ఈ నేపథ్యంలో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో మౌళిక సదుపాయాల కల్పనలో జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారిందని ఎంపి ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు బోయిన్ పల్లి భాజపా సీనియర్ నేత ఏనుగుల తిరుపతి.గతంలోపర్యటించి పలు మౌళిక సమస్యలు అధికారులకు సూచించినప్పటికీ,మళ్లీ సమస్యలు తలెత్తడం శోచనీయమని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ క్రమంలో నిన్న శనివారం ఉదయం 11:గంటల నుంచి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ మానవ సరోవర్ ప్రాంతంలో పర్యటించి ప్రజలతో నేరుగా వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగాభూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, మంచి నీటి సరఫరా సమస్యఎక్కువగా ఉండడాన్ని గమనించిన ఎంపీ ఈటెల రాజేందర్.ఎపి నిధులు ద్వారా కూకట్పల్లి నియోజకవర్గం వాటర్ డిపార్ట్మెంట్ అధికారులకు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు, అలాగే యుద్ధప్రాతిపదికన ప్రస్తుతం ఇరవై లక్షల రూపాయలు విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.అదిగాక వాటర్ డిపార్ట్మెంట్ అధికారులకు ఇరవై లక్షలు కేవలం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోనే ఖర్చు చేయాలని పలు ప్రాంతాల్లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.అలాగే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఈఈ గోవర్ధన్ గౌడ్ తో ఫోన్లో మాట్లాడారు.అలాగే జోనల్ కమిషనర్ తో ఎంపి ఈటెల రాజేందర్ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో చోటు చేసుకుంటున్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.
అలాగే జిహెచ్ఎంసి విద్యుత్ అధికారులు డిఈ స్వప్న,డీఈ గోపాల్ రావు,కంటోన్మెంట్ సిఇవోతో కూడా కంటోన్మెంట్ ద్వారా డివిజన్ కి ఎదురౌతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎప్పుడు పిలిచినా వస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు.అలాగే వాటర్ వర్క్స్ జిఎం హరీష్ శంకర్ ద్వారా గౌరీ నగర్ లో 20 లక్షలు ఎంపి నిధుల ద్వారా మంజూరు చేయించడం జరిగింది మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక అభివృద్ధి కోసం తాను శాయశక్తులా కృషి చేస్తానని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోయిన్ పల్లి ఏనుగుల తిరుపతి ,బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి.చంద్ర శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి,మహిపాల్ రెడ్డి హ,మహిళా నాయకురాలు సుజాత,శేఖర్,హర్జీత్ సింగ్,అజయ్,కపిల్,కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భార్గవ్,మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## "టింకు గౌడ్ యువ సేన" ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు





**కంటోన్మెంట్** (ప్రశ్న న్యూస్)నవ యువ యువకుడు,నలుగురు మెచ్చే నాయకుడు, ప్రాంతీయ, జాతీయ పార్టీల నేతలకు ఠక్కున గుర్తొచ్చే యువనేత టింకు గౌడ్.సికింద్రాబాద్ బోయిన్ పల్లిలో ఉండే సామాన్య వ్యక్తి,పలు సామాజిక సేవలు అందిస్తున్న గొప్ప సామాజిక కార్యకర్త రాగిరి టింకు గౌడ్.అయితే ఈయన గత పదహారు సంవత్సరాల నుంచి బోయిన్ పల్లిలో దేవి నవరాత్రులు సందర్భంగా మండపంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేస్తూ,ప్రతి సారి ఓ ప్రత్యేకతను సంతరించుకునేలా వ్యవహరిస్తున్నారు.టింకు గౌడ్ ప్రతి శరన్నవరాత్రులు సందర్భంగా ముత్తైదులు ఆహ్వానించి పసుపు కుంకుమ అందజేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.స్థానికంగా మహిళలు తండోపతండాలుగా తరలివస్తారు.భజన కార్యక్రమాలతో ఆ ప్రాంతం భక్తి పారవశ్యంతో శివమెత్తుతారు.అలాగే ఈ కార్యక్రమంలో వివి ఐపిలు, సామాన్యులు అందర్నీ ఆకట్టుకునేలా వ్యవహరిస్తు, అమ్మవారి జపంలో మునిగి పోతాడు టింకు గౌడ్.ఈయనలో మరో అద్భుతమైన కోణం ఉంది,ఎవ్వర్నీ నయా పైసా కూడా చంద అడగకుండా దేవి నవరాత్రులు నిర్వహించడంలో ఆయనకు ఆయననే సాటి.అలాగే విద్యుత్ దీపాలతో తోరణాలు వెలిగించి అద్భుతమైన కళాఖండాలు వేటికవే నిజరూప దర్శనాలు ఇస్తుంటియి.అయితే మరో ప్రత్యేకత ఏమిటంటే తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యులు,మంత్రులు, పార్లమెంటు సభ్యులు తదితరులు భారీగా హాజరు అవుతారు.బోయిన్ పల్లి పరిసర ప్రాంతాల్లో ఈ మండపం ఓ ప్రత్యేకతను చాటుకుంటుంది.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రావాలని శృంగేరి స్వాములకు ఆహ్వానం

ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్



వేములవాడ (ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి విచ్చేయాలని శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని ఆహ్వానించినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ ఈఓ రమాదేవి, ఆలయ బృందం శనివారం స్వామివారిని శృంగేరిలో కలిసారు. ఆహ్వానంలో ఆలయ అభివృద్ధి, విస్తరణ పనుల ప్రగతి వివరాలు స్వామివారికి వివరించారు. స్వామివారు ఆహ్వానాన్ని మన్నించి, తదుపరి నెలలో రాజన్న క్షేత్రానికి వచ్చి వారి ఆశీస్సులను అందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, స్వామివారి సూచనలు, సలహాల మేరకు ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు ప్రారంభించబడినవి.క్లిష్టతరహా కార్యక్రమాల తర్వాత, ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ బృందం శృంగేరి లోని శ్రీ శారద అమ్మవారిని దర్శించి, తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈఓ రమాదేవి, ఆలయ ఇంచార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్, శర్మ చంద్రగిరి శరత్, శృంగేరి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.

## "బొల్లారంలో రైల్ ఢీ"2 దినసరి కూలీలకు

# నూకలు చెల్లాయి,ఒకరు సేఫ్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ముగ్గురు యువకులను రైలు "ఢీ కొట్టింది"బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ వద్ద తెల్లవారు జామున ఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.మృతులు కారా?నా కు చెందిన కార్తీక్ కృష్ణ,వెస్ట్ మారేడు పల్లికి చెందిన మల్లికార్జున్ కాగా మచ్చ బొల్లారానికి చెందిన శివానంద తీవ్రంగా గాయపడ్డాడు.కార్తీక్ కృష్ణ,మల్లికార్జున్ లు దినసరి కూలీలు కాగా,శివానంద్ మత్స్యకారుడుగా రైల్వే పోలీసులు తెలిపారు.ఈ ముగ్గురు స్నేహితులేనని ఉదయాన్నే రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. యువకుల మృతితో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.







## నేడే తెలంగాణలో మహిళల ఆధ్యాత్మిక ఎంగిలి పూల బతుకమ్మ పండుగ షురూ

- ఈనెల 29 న సద్దుల బతుకమ్మ
- సాంప్రదాయం, భక్తి,స్నేహాభావానికి ప్రతీక పూల బతుకమ్మ
- మహిళలకు ఉత్సాహం నింపే వేడుక బతుకమ్మ పండుగ



వేములవాడ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యంత భక్తి, సాంప్రదాయ శ్రద్ధలతో జరుపుకునే ఎంగిలి పూల బతుకమ్మ పండుగకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం లాగే ఈ వేడుక మహిళల సామూహిక ఐక్యత, సాంప్రదాయ భక్తిని ప్రతిబింబించే విధంగా నగరంలోని వీధులు,తోటలు, ప్రతి ఇంటి ఆవరణలలో పూలతో అలంకరించబడి, బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి.వేములవాడ పట్టణంలోని మహిళలు భక్తి, ఉత్సాహం, స్నేహభావంతో బతుకమ్మను పూలతో అందంగా అలంకరించి,బతుకమ్మల చుట్టూ వృత్తాకారంలో,చుట్టూ నృత్యాలు, బతుకమ్మ పాటలతో, ఆరాధనలతో పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. పండుగలో పాల్గొన్న ప్రతి మహిళ సాంప్రదాయ దుస్తులు, ఆభరణాలు ధరించి, భక్తి, ప్రేమతో ఉత్సవాన్ని ప్రత్యేకంగా నిలువనున్నారు.వేములవాడ పట్టణంలోని ప్రధాన వీధులు,గల్లీలు ఈ ఉత్సవ సందర్భంలో పూలు, దీపం,ఆగరుబత్తీల సుగంధంతో నిండి, ప్రజలకు అద్వితీయమైన దృశ్యాన్ని సృష్టించనున్నారు.పూల బతుకమ్మ చుట్టూ మహిళల స్నేహభావం,సమూహ అనుసంధానం ప్రత్యేకంగా కనిపించి,పండుగ క్రమంలో స్థానికులు,పౌరులు పూర్వ వైభోగాన్ని ప్రతిబింబిస్తూ, పూలతో అలంకరించిన బతుకమ్మలను దర్శించుకోనున్నారు.ఈ పండుగ కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా, వేములవాడలో సాంప్రదాయానికి, సాంఘిక ఐక్యతకు ఒక ప్రతీకగా నిలువనుంది. పూర్వీకుల సంప్రదాయాలను, భక్తి పద్ధతులను సతతంగా కొనసాగించడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యమని పలువురు స్థానిక మహిళలు పేర్కొన్నారు. ప్రతి పూల బతుకమ్మ, ప్రతి పాట, ప్రతి నృత్యం మహిళల భక్తి, ప్రేమ, సాంప్రదాయ విలువలను ప్రతిబింబించనుంది.వేములవాడ పట్టణంలోని పాఠశాలలు, సాంఘిక సంఘాలు కూడా ఈ పండుగలో భాగంగా పాల్గొని, పిల్లలు, యువత కూడా సంప్రదాయానికి గౌరవం చూపుతూ పూల బతుకమ్మలో తమ భక్తిని చాటుతూ అంగరంగ వైభవంగా ఎంగిలి పూల బతుకమ్మ పండుగను మహిళలు నిర్వహించనున్నారు.

## చలో భద్రాచలం బహిరంగ సభను జయప్రదం చేద్దాం

ఉమ్మడిగా పోరాడి భవిష్యత్ తరాలకు బాసటగా నిలుద్దాం



భద్రాచలం (ప్రశ్న న్యూస్) ఈనెల 28 సెప్టెంబర్ న చలో ఆదివాసి బహిరంగ సభకు మూల ఆదివాసులు వివిధ రాష్ట్రాలకు చెందిన పోరాట బృందం ముందస్తుగానే హాజరు అయ్యారు. వారంతా ఆదివాసీలపై పరిశోధనకు సంబంధించిన విద్యార్థి విభాగాలు, మణిపూర్ అస్సాం కాశ్మీర్ జార?ండ్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర చత్తీస్గడ్ కర్ణాటక ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చారు సాంస్కృతిక మరియు సామాజిక పోరాట బృందంగా వొచ్చినట్లు తెలియజేశారు ఆదివాసి జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ వారితో చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించడానికి అన్ని రాష్ట్రాల ఆదివాసీలను ఉమ్మడి పోరాటం చేయాలి అని వారిని చైతన్యం పరిచారు ప్రతి ఉద్యోగి నిరుద్యోగి విద్యార్థులు కలిసి ప్రజాస్వామ్యతంగా పోరాడితేనే రేపటి పిల్లల భవిష్యత్తు మరియు తెగల అస్తిత్వం ఉంటుందని అన్నారు, ఆదివాసి తెగలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమావేశం చేశారు ఇదే సందర్భంగా ధర్మ యుద్ధ ఆదివాసి పోరాటానికి సంబంధించిన చలో భద్రాచలం పోస్టర్ను ఆవిష్కరించారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మండల జేఏసీ బాధ్యులకు ఆదివాసి 9 తెగల ధర్మ యుద్ధం పోస్టర్ కరపత్రాలు పంపిణీ చేశారు జన చైతన్య జోడోయాత్రకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను విడుదల చేశారు సెప్టెంబర్ 21 ఉదయం 10 గంటలకు భీరమయ్య గుడి నుండి జోడో యాత్ర మొదలై వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం భద్రాచలం ఎట్టపాక బూర్గంపాడు అశ్వాపురం మణుగూరు కరకగూడెం పినపాక అల్ల పెల్లి టేకులపల్లి పాల్వంచ నుండి కొత్తగూడెం వరకు చేరుకొని జన చైతన్య య జూడో యాత్ర ముగుస్తుంది అని తెలియ జేశారు

## సగర బతుకమ్మ పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు



శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్) తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో నిర్వహించనున్న సగర మహిళా బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ ను రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర లు ఆవిష్కరించారు. తెలంగాణ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సగర మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర, కోశాధికారి సూర జయమ్మ సగర, మణికొండ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత సగర, సభ్యులు రోజా సగర, నిర్మల సగర తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

- అనుమానితులపై కేసు నమోదు - దర్యాప్తు
- వేములవాడ ఏఎస్పి : శేషాద్రిని రెడ్డి



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కలకలం రేపింది. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్కు చెందిన సిరిగిరి రమేష్ (రియల్ ఎస్టేట్ వ్యాపారి) పై దారుణ హత్య జరగగా, బాధితుడి భార్య సిరిగిరి అనిల వేములవాడ పట్టణ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం.... శుక్రవారం (19-09-25) ఉదయం 10 గంటల సమయంలో ఫ్లాట్ విషయంపై మాట్లాడుకోవడానికి వేములవాడకు చెందిన ఎద్దండి వెంకటేష్ అనే వ్యక్తి రమేష్ను ఇంటి నుండి తీసుకెళ్లాడు. అయితే రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. శనివారం ఉదయం 9 గంటల సమయంలో మృతుడి తమ్ముడు బత్తుల కృష్ణ ఫోన్ చేసి నంది కమాన్ సమీపంలోని నందీశ్వర వెంచర్లో రమేష్ మృతదేహం పడిఉందని తెలియజేశాడు.అక్కడికి వెళ్లి చూసేసరికి రమేష్ను దారుణంగా హత్య చేసినట్లు తేలింది. ఈ హత్యకు సంబంధించి ఎద్దండి వెంకటేష్, సిరిగిరి మురళి, రాధాకృష్ణ, శేషగిరిరావు, రాము, పాస్టర్ వేణు, కుంటయ్య, గంగయ్య తదితరులపై అనుమానం ఉన్నట్లు మృతుడి భార్య తన ఫిర్యాదులో పేర్కొంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు.

## తలసానితో బీఆర్ఎస్ మహిళా భేటీ

**సికింద్రాబాద్** బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో సమావేశమయ్యారు. రేపు తెలంగాణ భవన్ లో జరగబోయే ఎంగిలి పూల బతుకమ్మ కు హాజరుకావాలని కోరారు. ప్రతి ఏటా బీఆర్ఎస్ భవన్ లో జరిగే బతుకమ్మ ను ఆనవాయితీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అధికారికంగా ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించేదని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేసింది గత బీఅర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను బతుకమ్మను గౌరవించడం లేదని, బీఆర్ఎస్ ఆద్వర్యంలో ఆటపాటలతో మహిళలలో నూతన ఉత్తేజం తీసుకువచ్చి మరో ఉద్యమానికి నాంది పలకనున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉద్యమంలో బతుకమ్మ పాటల ద్వారానే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. 2008 లో జాగృతి ప్రారంభించి కవిత బతుకమ్మ కార్యక్రమాన్ని చేశారని అన్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటే విధంగా పండుగ నిర్వహించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని వెల్లడించారు.

## నగరవాసులను అలరించిన ఫ్లాష్ మాబ్

**విజయవాడ** నగరంలో విజయవాడ ఉత్సవ్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో ఫ్లాష్ మాబ్ జరిగింది. కార్యక్రమం నగరవాసులను అలరించింది. ×విజయవాడ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. నగరంలో పన్నెండేళ్ల తర్వాత ఎగ్జిబిషన్ మొదలు కానుంది. ×విజయవాడ ఉత్సవ్ లో ఒక భాగంగా గొల్లపూడిలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు. ×సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమి ఘాట్, ఘంటసాల సంగీత కళాశాలలో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలు జరుగుతాయి.

## తెలంగాణ సిజేఐతో సీఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ కార్యక్రమానికి న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు హజరయ్యారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చ జరిగింది. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు సీజే సూచించారు.

# ప్రపంచంలో పూలతో జరుపుకునే ఏకైక పండుగ “బతుకమ్మ పండుగ”

- మోడల్ స్కూల్ /కళాశాల ప్రిన్సిపాల్ : ఎరువ రఘునాథ్
- ముందస్తు పూల పండుగ బతుకమ్మను ఘనంగా జరుపుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు - ఉపాధ్యాయులు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాలతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ మాట్లాడుతూ “ప్రపంచంలోనే పూలతో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. మన తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే ఈ పూల పండుగలో తల్లీ - కూతుళ్ళు, అన్నా - చెల్లెల్లు, కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అనురాగాలను పాటల రూపంలో వ్యక్తం చేస్తారని, గౌరీ దేవతను బతకమ్మ రూపంలో పూజించడం ద్వారా కుటుంబానికి చల్లటి బతుకును ప్రసాదించమని కోరడం మన సంస్కృతి ప్రత్యేకత అని అన్నారు.ప్రకృతి నుండి సేకరించిన పూలను మళ్లీ ప్రకృతికే సమర్పించడం అనేది మన సంస్కృతిలోని అద్భుతమైన ఆచారం,” అని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు శ్రీలత, రాజేశ్వరి, నాగలక్ష్మి, పద్మ, అనుశ్రీ, రాధిక, లావణ్య, రమ, విద్యార్థినిలు పాల్గొని బతుకమ్మ పాటలతో వేడుకను మరింత హర్షోత్సాహాలతో నిర్వహించారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం -కమీషనర్ నందన్




నెల్లూరు (ప్రశ్న న్యూస్) స్వచ్చాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్నినెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 28 డివిజన్లలో టీడీపీ నేతలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. గ్రీన్ ఆంధ్ర సాధనలో భాగంగా ప్రతీ డివిజన్ లో మొక్కలు నాటారు .ప్రతీనెల మూడో శనివారం ప్రభుత్వం నిర్వహించే స్వచ్చాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు అన్ని డివిజన్లలో గ్రీన్ ఆంధ్రను ప్రతిష్టాత్మకంగా చేపట్టారు .14వ డివిజన్ ఏ.సీ నగర్ మెయిన్ రోడ్డు ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొన్నారు స్థానిక ప్రజలందరితో గ్రీన్ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం కమిషనర్ నందన్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో మొక్కలను నాటి సంరక్షించాలని, మొక్కల పెంపకాన్ని ఆదర్శంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పిర శ్రీనివాసులు, గణేశం వెంకటేశ్వర్లు,సిటీ టీడీపీ మహిళా నాయకురాలు కప్పిర రేవతి ,టీడీపీ నేతలు నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం విశేష కృషి

- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- బూరుగుపల్లి గ్రామానికి త్వరలో హై మాస్ లైట్స్
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ
- కాంగ్రెస్ పార్టీ మండల యువ నేత : కొలుపుల ప్రవీణ్ హర్షం -కృతజ్ఞతలు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలో బతుకమ్మ వేడుకల సందర్భంగా లైటింగ్ సమస్యను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలుపుల ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్థులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం తక్షణమే స్పందించి మాట్లాడుతూ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు రెండు రోజుల లోపే హై మాస్ లైట్స్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఆడపడుచులు, గ్రామస్థుల సౌకర్యార్థం బతుకమ్మ పండుగను మరింత ఉత్సాహంగా జరుపుకునేలా అన్ని రకాల సహకారం అందిస్తానని,గ్రామాల అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు,కాంగ్రెస్ యువ నేతలు ప్రవీణ్,నాగరాజు ఎమ్మెల్యే సత్యం హామీపై సంతోషం వ్యక్తం చేసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ కృషితో పేద విద్యార్థుల రవాణా ఇబ్బందులు దూరం

- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం
- మోదీ కానుకగా బోయినిపల్లి మండలంలో విద్యార్థులకు 97 సైకిళ్ల పంపిణీ




బోయినపల్లి (ప్రశ్న న్యూస్) కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా,ప్రధాని మోదీ గిఫ్ట్‌గా సి.ఎస్.ఆర్. నిధులతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పదో తరగతి విద్యార్థులకు 20,000 సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. మోదీ గిఫ్ట్ కార్యక్రమంలో భాగంగా శనివారం బోయినిపల్లి మండల కేంద్రం తోపాటుగా స్థంబంపల్లి, కొదురుపాక,మల్లాపూర్, విలాసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10 వ చదువుతున్న 97 మంది పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బీజేపీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ “ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు ఎక్కువగా పేద కుటుంబాలవారే. రవాణా సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కోసం, ప్రత్యేక క్లాస్‌లకు హాజరుకావడంలో ఆటంకం రాకుండా కేంద్రమంత్రి బండి సంజయ్ మోదీ కానుకగా సైకిళ్లను అందించడం హర్షణీయమని” అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నెల్లుట్ల శ్రవణ్ కుమార్, భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి,భాజపా నాయకులు బొంగాని అశోక్ గౌడ్,భాజాపా జువ్వెత్తుల శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్,బోగోజి గంగాధర్ చారి, కొండమ్ శ్రీనివాస్ రెడ్డి, హరీష్, సారంపల్లి రాజు, మారం ఉపేందర్, పసికంటి వెంకటేశం, కళ్యాణం అనిల్, ఇల్లందుల పర్శయ్య, విజయేందర్ రెడ్డి, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శోభారాణి ఉత్తమ సేవలతో విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచారు

- బూరుగుపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు : గదాసు సత్యనారాయణ
- శోభారాణి దంపతులకు ఉద్యోగ విరమణ - సన్మానం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో గతంలో సెకండరీ గ్రేడ్ టీచర్ శోభారాణి డిప్యూటేషన్ ద్వారా సేవలందించి ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం.గా పదోన్నతి పొందిన నాయిని శోభారాణి - తిరుపతి రావు 31.08.2025న ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా బోయినిపల్లి ఎంపీపీఎస్ విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు శనివారం గౌరవభావంతో వారిని ఘనంగా సన్మానించారు.ఉద్యోగ విరమణ వేడుకలో శోభారాణి విద్యార్థులకు నోటుబుక్స్,పెన్నులు అందిస్తూ, “మీరు చదువులో కష్టపడండి. జ్ఞానం మాత్రమే భవిష్యత్తు మార్గాన్ని ప్రకాశవంతం చేస్తుంది,” అని హృదయపూర్వకంగా సూచించారు.

చిన్నారుల హర్షం,ఆనందంతో వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బూరుగుపల్లి ప్రధానోపాధ్యాయులు గదాసు సత్యనారాయణ మాట్లాడుతూ, “శోభారాణి పాఠశాలకు చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి. ఆమె విద్యార్థులందరికి మంచి మార్గదర్శకురాలిగా నిలిచారు,” అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంపల్లి కనకయ్య,ఉపాధ్యాయులు మహేశ్వరి,దీప్తి,విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఈ ఘన సన్మాన కార్యక్రమంలో పాల్గొని, శోభారాణి ప్రతిష్ఠను మరింత పెంచారు.

# ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజు నా ఎన్ఎస్ఎస్ మహిళా సాధికారత విభాగం తరఫున బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారూ. విద్యార్థినీ విద్యార్థులు బతుకమ్మలను తీరొక్కపువ్వు తీసుకొచ్చి అందంగా పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జ్యోతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ దారుణ హత్య

## కత్తితో మెడపై కోసి హత మార్చిన భర్త



కుషాయిగూడ (ప్రశ్న న్యూస్)కట్టుకున్న భార్యను కత్తితో గొంతుకోసి దారుణంగా హత్యచేసి పారిపోయిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ తెల్పిన వివరాల ప్రకారం భువనగిరి జిల్లా మొత్కూర్ మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన బోడ మంజుల (35సం), బోడ శంకర్ (40సం)తో ఇరవై సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బ్రతుకుతెరువు కోసం ముంబైకి వలస వెళ్లారు, నాలుగు సంవత్సరాలు సాఫీగానే సాగిన వాళ్ల సంసార జీవితం లోవారికి ఇద్దరు పిల్లలు. నాలుగు సంవత్సరాల తరువాత అనుమానంతో శంకర్ మంజులను తరచూ వేదించడం, కొట్టడంతో భరించలేక మంజుల వారం రోజుల క్రితం కుషాయిగూడలోని అనుపురంలో నివసిస్తున్న వాళ్ళ అక్క రాణి ఇంటికి వచ్చింది.19.09.2025రోజున మంజుల వాళ్ళ అక్క ఇంట్లో పెద్దల సమక్షంలో ఇక మీదట మంజులను వేధించకుండా బాగా చూసుకుంటానని శంకర్ హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగిందని అందరూ అనుకున్నారు. మంజుల శంకర్ తో కలిసి అనుపురంలోని అక్క వాళ్ల ఇంటికి రాత్రి పడుకోడానికి వెళ్లారు, రాత్రి పదకొండు గంటల సమయంలో మంజుల నిద్రిస్తున్న వేళ ఆదునుచూసి మెడపై కత్తితో తీవ్రంగా గాయం చేసి పారిపోయాడు. తీవ్ర రక్త స్రావం కావడంతో మంజుల అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. నిందితుడిని త్వరలో పట్టుకొని చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజుల వ్యవదిలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు అతి దారుణ హత్యలు జరగడం ప్రజలు బయ్యాందోళనలకు గురవుతున్నారు. ఇకనైనా ఇలాంటి సంఘటను పునరావృతం కాకుండా పోలీస్ బాధ్యత ఎంతైనా ఉంది.

# ‘16 దేశాల”ప్రతినిధులు ఏఎంసీ నీ సందర్శించారు: చైర్మన్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) చిన్న రైతుల కోసం సమర్థవంతమైన మార్కెటింగ్ ద్వారా వ్యవసాయాన్ని మారుస్తూ -మేనేజ్ అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో (మేనేజ్) చిన్న కారు రైతుల కోసం వ్యవసాయాన్ని కాలాలకు అనుగుణంగా మారుస్తూ, సమర్థవంతమైన మార్కెటింగ్ శాఖ వారు పక్షం రోజుల పాటు అంతర్జాతీయ శిక్షణ తరగతులను ఈ నెల 11 సెప్టెంబర్ 2025 న ప్రారంభించిన విషయం విదితమే!ఈ కార్యక్రమాన్ని ఇండియన్ గవర్నమెంట్, విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇండియా టెక్నాలజీ అండ్ ఎకనామిక్ కో-అపరేషన్ (ఐటిఈసి) మద్దతుతో నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో మొత్తం పదిహేడు దేశాల నుంచి ఇరవై ఏడు మంది అధికారులు శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్నారు.వీటిలో పాల్గొనే దేశాల పేర్లు: నైజీరియా,సియెర్రా,లియోన్, సూడాన్,దక్షిణ ఆఫ్రికా,శ్రీలంక,టాంజానియా,థాయిలాండ్,ఉగాండా,జాంబియా, జింబాబ్వే తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈకార్యక్రమంలో ప్రారంభసమావేశంలో డైరెక్టర్ జనరల్ డాక్టర్.వేణుగోపాల్ సింగ్ మాట్లాడుతూ చిన్న కారు రైతుల జీవనోపాధి మెరుగుపరచడానికి ఏ విధమైన పద్దతులు అవలంభించాలి, అలాగే రైతులకు కొత్త కొత్త పద్ధతులను పరిచయం చేస్తూ, నూతన టెక్నాలజీ , మార్కెటింగ్ వ్యూహాలతో శక్తివంతమైన అవగాహన సదస్సులు నిర్వహించాలని డాక్టర్.వేణుగోపాల్ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.
ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో సాంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం తక్కువగా నిర్వహిస్తూ, వ్యవసాయ నిపుణులు సలహా సూచనలతో కొత్త వంగడలకు పెద్ద పీఠం వేస్తున్నారు.కాలానుగుణంగా వ్యవసాయంలో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్న సమయంలో ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో ముందుకు సాగుతోంది అన్నదాత పద్దతులు.ఈ నేపథ్యంలో ఆసియాలోనే ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ని నిన్న పదిహేడు దేశాలకు చెందిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు చెందిన అధికారులు సందర్శించారు.ముందుగా మార్కెట్లో ఏ విధమైన క్రయ విక్రయాలు జరుగుతున్నాయో పరిశీలించారు.తర్వత బయో గ్యాస్ కేంద్రాన్ని పరిశీలించి పలు అనుమానాలను బోయిన్ పల్లి మార్కెట్ కమిటి, సెక్రటరీని అడిగి నివృత్తి చేసుకున్నారు.చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు తేనేటి విందులో ప్రతినిధులు...
బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదిహేడు దేశాలకు చెందిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని మార్కెట్ సెక్రటరీ ఎం వేంకన్న, గ్రేడ్ టూ సత్యనారాయణ అధికారి మార్కెటింగ్ విధి విధానాలు పై ఏ విధంగా ఉంటాయో వివరించారు.సాధరణంగా మార్కెట్ కి వివిధ రకాల కూరగాయలు దిగుమతి అవుతున్నాయి,వాటిలో ఎక్కువగా దిగుమతి అవుతున్న కూరగాయలు ఏమిటి,వాటి డిమాండ్ ఏవిధంగా ఉందో చూడాలని,అదిగాక కొన్ని కూరగాయలుమాత్రం కొన్ని ఘడియల్లోనేపాచి పోతాయి, మరికొన్ని మాత్రం రెండు,మూడు రోజులు నిల్వ వుంటాయి.రైతుపంటకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందా లేదా అనే కోణంలో పరివేక్షించాలని ప్రతినిధులకు వివరించారు అధికారులు.అనంతరం చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు ఇచ్చిన తేనేటి విందునుఅశ్వాదించారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు వైస్ చైర్మన్ దేవేందర్, మార్కెట్ సెక్రటరీ ఎం వేంకన్న, గ్రేడ్ టూ సత్యనారాయణ,డిఈఓ మధుతదితరులు పాల్గొన్నారు.

# ముక్కంటి సేవలో రాష్ట్ర జైళ్ళ శాఖ డీజీపీ సౌమ్యామిశ్రా



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర జైళ్ళశాఖ డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ సౌమ్యామిశ్రా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,కోడె మొక్కులు చెల్లించారు.ఆమె ఆలయానికి రాగానే ఆలయ అర్చకులు, వేదపండితులు స్వస్తితో ఘనంగా స్వాగతం పలికారు.దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు, ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేషవస్త్రం,అమ్మవారి వస్త్రం, లడ్డూ ప్రసాదం ప్రత్యేకంగా అందజేశారు.డీజీపీ వెంట జైళ్ల శాఖ డిఐజీ సంపత్,రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే,వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఎస్.ఐ ఎల్లగౌడ్, ఆర్.ఎస్.ఐ రాజు, ఆలయ పర్యవేక్షకులు నూగూరి నరేంద్ర, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి



**నాచారం(ప్రశ్న న్యూస్)** నాచారం నుండి హబ్సీగూడాకు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రధానంగా ఐఐసీటీ వద్ద ప్రతి రోజు ట్రాఫిక్తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు వెంటనే రోడ్డు విస్తరణ పనులను చేపట్టి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు నాచారంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హబ్సీగూడా నుండి నాచారంకు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రధానంగా ఐఐసీటీ, సీసీఎంబీ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హబ్సీగూడా నుంచి నాచారం, మల్లాపూర్, చర్లపల్లికి వెళ్లేందుకు వాహనదారులకు, స్కూల్ బస్సులు వెళ్లేందుకు ఇదొక్కటే. మార్గం కావడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో విపరీతంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని తెలిపారు. ఐఐసీటీ, సీసీఎంబీ వద్ద రోడ్డు విస్తరణ చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని గతంలో మల్కాజిగిరి ఎంపీ ఈటేల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దాంతో వెంటనే స్పందించిన ఈటెల రాజేందర్ ఐఐసీటీ, సీసీఎంబీ అధికారులతో పాటు, జీహెచ్ఎంసీ అధికారులకు లేఖ ద్వారా సమస్యను వివరించారని, అయినప్పటికి ఎటువంటి పురోగతి లేదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వాహనదారులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని కోరారు. రోడ్డు విస్తరణకు సంబంధించి మరోకసారి జీహెచ్ఎంసీ కమీషనర్తో పాటు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తమ సమస్యను విన్నవిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, సత్యనారాయణ, మల్కా ప్రకాష్, అనిత, వరలక్ష్మి, బాలక్రిష్ణ, పి. వెంకటేశ్, నవీన్ రెడ్డి, వెంకటేశ్ నాయక్, దయానంద్ గౌడ్, ఆనంద్, కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



**తార్నాక(ప్రశ్న న్యూస్)** తార్నాక నారాయణ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలు కలిసి వారి మనువడు, మనవరాండ్లతో ఆట పాటలతో మైమరచి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న జిఎం గోపాల్ రెడ్డి, ఎజిఎం బాలపరమేశ్వర్ లు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ పర్వేన్మాట్లాడుతూ ఈ రోజులలో పిల్లలు తాతయ్యలు, నానమ్మ,అమ్మమ్మల ప్రేమను, అనురాగాన్ని, బంధాన్ని బలపరిచే విధంగా విద్యార్థులు ఉండాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ లక్ష్మీ భవాని ఈ-కిడ్జ కో- ఆర్డినేటర్ నూర్, పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్, ఈ చాంప్స్ సరిత, ఈ- కిడ్జ షాహీన్, ఏఓ మహేందర్ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిండ్రులు పాల్గొన్నారు.

# చార్ల మాణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో చార్ల మామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని గుర్తు చేసుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ , అదేవిధంగా వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎంతో గొప్పవని నర్సాపూర్ నియోజకవర్గంలో గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ , శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ , లింగాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ , శ్రీనివాస్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు చర్ల సందీప్, చర్ల మణిదీప్, సోహెల్ భాయ్,రవి యాదవ్, సాయి శరన్ గౌడ్, చిరంజీవి బెస్త,చర్ల ఆంజనేయులు, లొంక చందు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వాన పత్రం అందజేత



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల లో కొలువై ఉన్న శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 వ తేదీ నుండి 02.10.2025 వరకు వన దుర్గ భవాని అమ్మవారి కి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఏడుపాయల దుర్గామాత ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రధాన పూజారి శంకర్ పంతులు ఆహ్వానించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను ఆలయ అధికారులు వేదపండితులు ఆశీర్వదించి ఆహ్వాన పత్రికను అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.

# ప్రకృతితో మమేకమైన పూలను పూజించే పండగే బతుకమ్మ

## నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు

ప్రకృతితో మనిషి జీవితం విడదీయరాని అనుబంధాన్ని పెనవేసుకుని ఉంటుందని తెలియజెప్పే పూల పండుగనే బతుకమ్మ. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండగ సంబరాలు నేటి నుండి రాష్ట వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు అహ్లాధకర వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించుకునేందుకు మహిళలు సన్నదమవుచున్నారు. బతుకమ్మ పండగ ప్రకృతితో మమేకమైన ప్రత్యేక పూల పండుగ, భాద్రపద మాస అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా పూలను పూజించే ప్రకృతి పండగ. తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పువ్వులను అందంగా పేర్చి, గౌరీదేవిని ఆరాధిస్తు పాటలు పాడతారు. బతుకమ్మ అంటే "బతుకు నివ్వు" అని అర్థం, బతుకమ్మ పండగ ప్రకృతిని పూజించడం, స్త్రీత్వానికి గుర్తుగా ప్రాముఖ్యతను సంతరించుకుంది.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలలో బతుకమ్మను తొమ్మిది రోజుల పాటు రోజుకు ఒక ప్రత్యేకమైన పేరుతో పిలుస్తారు. మహలయ అమావాస్య నుండి ప్రారంభమయ్యే వేడుకలలో

**మొదటి రోజు**

ఎంగిలి పూల బతుకమ్మగా పూజిస్తారు.

**రెండవ రోజు**

అటుకుల బతుకమ్మగా పూజించి అటుకుల నైవేద్యం సమర్పిస్తారు.

**మూడవ రోజు**

ముద్దపప్పు బతుకమ్మగా పూజించి ముద్దపప్పును నైవేద్యంగా పెడతారు.

**నాల్గవ రోజు**

నానే బియ్యం బతుకమ్మగా పూజించి నానబెట్టిన బియ్యం నైవేద్యం సమర్పిస్తారు.

**ఐదవ రోజు**

అట్ల బతుకమ్మగా పూజించి అట్లను నైవేద్యంగా పెడతారు.

**ఆరవ రోజు**

అలిగిన బతుకమ్మగా పూజిస్తారు.

**ఏడవ రోజు**

వేపకాయల బతుకమ్మగా పూజించి వేపకాయల నైవేద్యం పెడతారు.

**ఎనిమిదవ రోజు**

వెన్నముద్దల బతుకమ్మగా పూజించి వెన్నముద్దలను నైవేద్యంగా పెడతారు.

**తొమ్మిదవ రోజు**

సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండగ సంబరాలు ముగుస్తాయి.

**బతుకమ్మ పండగ చరిత్ర**

తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వారి వద్ద వేములవాడ చాళుక్యులు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగిన సమయంలో ఈ చాళుక్యులు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతంచేసి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపాడు రాజే పరిపాలించేవాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాశ్రాయుడు రాజపీఠాన్ని అధిష్ఠించాడు. అప్పటి వేములవాడ (ప్రస్తుత కరీంనగర్ జిల్లా) లో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వర ఆలయం ఉండేది. ఆపదల్లో ఉండే వారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవారు. ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళా కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరికి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరే తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళానే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాశ్రాయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళ. సా.శ 1010లో నిర్మాణం పూర్తయ్యాక భారీ శివలింగాన్ని బ్రిహదేశ్వరాలయంలో



ప్రతిష్ఠించాడు. తమ రాజ్యంపై దాడి చేసి దోచుకున్న సొమ్ముతోనే బ్రిహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు కూడా తమిళ శిలాశాసనాల్లో చోళ రాజులు చెప్పారు. ఇప్పటికీ వేములవాడలోని భీమేశ్వరాలయ శివలింగానికి, బ్రిహదేశ్వరాలయంలోని శివలింగానికి మధ్య సారూప్యతను చూడచ్చు. వేములవాడ నుంచి శివలింగాన్ని పార్వతి నుంచి వేరుచేసి తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల మనసు కలచివేసింది. బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను, తమ దు:ఖాన్ని చోళులకు తెలియజేస్తు తెలంగాణవాసులు మెరూ పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణ వాసులు జరుపుకుంటున్నారని చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తుంది. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చిందని ఇతిహాసాల వల్ల స్పష్టంగా తెలిస్తుంది. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలో సందడి చేసి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలు పాడుతు బతుకమ్మ పండగను జరుపుకుంటారు.




బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలం, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే స్త్రీలు బొడ్డెమ్మ (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటు చేసి నిమజ్జనం చేస్తారు.



రవికుమార్ సంతోజు
బడంగ్ పేట్. రంగారెడ్డి (జిల్లా)

# పితృదేవతల ఆరాధనతో సర్వసౌఖ్యాలు సిద్ధిస్తాయి

## (మహలయ అమావాస్య సందర్భంగా ప్రత్యేకం)



సనాతన ధర్మం ప్రకారం మహలయ అమావాస్య అత్యంత పాముఖ్యతను సంతరించుకుంది. భాద్రపధ మాసంలో చేసే పితృదేవతల ఆరాధనకు రెటింపు ఫలితం లభిస్తుందని పురాణాలు ఘోషిస్తున్నాయి. చనిపోయిన మన పూర్వికులు ఏ తిథిలో చనిపోయారో తెలియనివారు, గతించిన సంవత్సంలో చనిపోయిన తిథిలో శ్రాద్ధకర్మలు చేయలేని వారు మహాలయ అమావాస్య రోజున వారికి శ్రాద్ధకర్మలు నిర్వర్తిస్తారు. అలా చేసిన వారికి పితృదేవతల ఆశీస్సులు కలిగి శుభ ఫలితాలు పొందుతారు. ప్రతీ మానవుడు సంవత్సరంలో మొత్తం ప్రతి అమావాస్య యందు గతించిన పితృ దేవతలకు తర్పణం వదలాలి. అలా వదలలేనటువంటి వారు మహాలయ అమామాస్య రోజు గనుక పితృ దేవతలకు తర్పణాలు వదిలితే సంవత్సరం మొత్తం ఫలితం లభిస్తుందని ఇతిహసాల వల్ల తెలుస్తుంది. ఇక జ్యోతిష్య శాస్త్ర ప్రకారం భాద్రపద మాసంలో అమావాస్యను మహాలయ అమావాస్య అంటారు. ఈ రోజు పితృ దేవతల ఋణం తీర్చుకోవడానికి ఎంతో ప్రాధాన్యమైనది. మహాభారతంలోమహలయ అమావాస్య గురించి ప్రస్తావించారు.

### మహలయ అమావాస్య ప్రాముఖ్యత

మహాలయ అమామాస్య రోజు పితృ దేవతలకు తర్పణాలు వదిలితే సంవత్సరం మొత్తం ఫలితం లభిస్తుంది

గతించిన మన పూర్వికులు ఏ తిథిలో చనిపోయారో తెలియని వారు, చనిపోయిన తిథిలో శ్రాద్ధకర్మలు చేయలేని వారు మహాలయ అమావాస్య రోజున వారికి శ్రాద్ధకర్మలు నిర్వర్తించి తర్పణాదులను వదిలిన వారికి పితృదేవతల ఆశీస్సులు కలిగి శుభ ఫలితాలు పొందుతారు. అలాగే ప్రతి ఒక్కరు గతించిన పూర్వికులకు ప్రతి అమావాస్య నాడు విధిగా తర్పణం వదిలాలని పూరాణాలు తెలుపుచున్నాయి.

### పితృదేవతల ఆరాధన

పితృ దేవతల ఆరాధన అంటే ఏడు తరాలలో గతించినటు వంటి మన తల్లిదండ్రులు, తాత ముత్తాతలు, బంధువులు, గురువుల కోసం వదిలేటటువంటి తర్పణాలు, శ్రాద్ధకర్మలు, దానధర్మాలని అని అర్థం. ఏ వ్యక్తి అయిన సరే గతించినటువంటి వారికి సంవత్సరానికి ఒకసారి ఆ గతించిన తిథి రోజున శ్రాద్ధకర్మలు నిర్వర్తించాలి. అలా శ్రాద్ధకర్మలు ఆ సంవత్సరంలో ఆ తిథిలో జరపని పక్షంలో భాద్రపద మాసంలో కృష్ణపక్షంలో (పితృ పక్షంలో) వచ్చేటువంటి తిథియందు శ్రాద్ధకర్మలు నిర్వర్తించినట్ల అయితే వారికి మంచి ఫలితం లభింస్తుంది

యుద్ధంలో చనిపోయినవారు యాత్రల సమయంలో చనిపోయిన వారు, ప్రయాణ సమయంలో, ప్రమాధాలతో చనిపోయినవారి చనిపోయిన సమయం తెలియని వారికి భాద్రపద మాసంలో పితృ పక్షంలో,మహాలయ అమావాస్యలో వారికి శ్రాద్ధకర్మ నిర్వహించడం ఉత్తమమైనది. పితృ ఋణాలు ఏ వ్యక్తి అయినా ఉంచుకోకూడదని శాస్త్ర వచనము. పితృ ఋణాలు కనుక ఉంటే ఆ ఇంట్లో మానసిక అశాంతి, కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని పూర్వీకులు చెప్తున్నారు. శ్రాద్ధకర్మలు చేసి తర్పణాలు విడిచి పెట్టినటువంటి వారు పితృ దేవతలు ఆశీస్సులతో ఉత్తమ ఫలితాలు పొంది సుఖ సౌఖ్యములు పొందుతారని పురాణాలు తెలియచేస్తున్నాయి

### కర్ణుడి కథ

మహాభారతం ప్రకారం కర్ణుడు యుద్ధంలో చనిపోయిన తరువాత స్వర్గానికి ప్రయాణించేటటువంటి సమయంలో ఆ దారియందు కర్ణునికి చాలా దాహం వేస్తుంది. అలా దాహంతో ఉన్న కర్ణుడు అక్కడ కనిపించిన ఒక నది వద్దకు వెళ్లి నీటిని తాగడానికి ప్రయత్నించాడు. వెంటనే ఆ నదిలోని నీరంతా సువర్ణము (బంగారం) గా మారిపోయింది.

అలా మరొ కొంత దూరం ప్రయాణం చేసిన కర్ణునికి దాహంతో పాటు ఆకలి వేసింది. ఒక మామిడిచెట్టు కనిపించగా ఆ చెట్టుకున్న కాయలు తిందామనుకున్నాడు. తినడానికి ప్రయత్నించిగా ఆ చెట్టు కాయలు బంగారంగా మారిపోయాయి. ఈ వింత చూసి ఆశ్చర్యపోయిన కర్ణుడు తన తండ్రియైన సూర్యభగవానుని ప్రార్థించాడు. నీ జన్మ యందు అనేక దానములు చేశావు కానీ ఏ రోజు అన్నదానం, శ్రాద్ధ కర్మలు, పితృతర్పణాలు ఆచరించలేదు. అందువలనే నీకు పరిస్థితి ఏర్పడినది అని సూర్యభగవానుడు చెప్తాడు.

అది విన్న కర్ణుడు నాకు ఈ విషయం గురించి తెలియక నేను అట్టి దానములు చేయలేకపోయితినే అని భాదపడతాడు. అప్పుడు నాకు పితృదేవతలకు శ్రాద్ధకర్మలు పెట్టి అన్నదానము చేసే స్థితి కల్పించాలని కోరగా ఇంద్రుని సహాయంతో కర్ణుని భూలోకానికి పంపిస్తాడు. అలా భూలోకమునకు కర్ణుడు వచ్చిన రోజునే భాద్రపద మాస పితృ పక్షము అంటారు. పదిహేను రోజులు కర్ణుడు, గతించిన తమ పితృ దేవతలకు తర్పణాలు వదిలి అన్నదానము, శ్రాద్ధకర్మలు నిర్వర్తించి మహాలయ అమావాస్య రోజు స్వర్గానికి తిరిగి వెళ్లాడు.



## శ్రద్ధాకపూర్.. షాకింగ్ పోస్ట్ వైరల్..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ అందరికీ సుపరిచితమే. ఆమె గత ఏడాది 'స్త్రీ-2' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సాధించింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'స్త్రీ-3' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక శ్రద్ధా పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఈ అమ్మడు గత కొద్ది కాలంగా ప్రముఖ స్క్రిప్ట్ రైటర్ రాహుల్ మోడీతో డేటింగ్ చేస్తున్నట్లు ఎన్నో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆమె కూడా పలు పోస్టులు షేర్ చేయడంతో డేటింగ్ వార్తలకు బలం చేకూరినట్లు అయింది. అంతేకాకుండా పలు ఈవెంట్లకు జంటగా హాజరవుతూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు.వీరి డేటింగ్‌కు సంబంధించి ఏదో ఒక న్యూస్ వస్తూనే ఉంటుంది. కానీ వీరు మాత్రం అధికారికంగా ప్రకటించడం లేదు. తాజాగా, శ్రద్ధా కపూర్ ఓ పోస్ట్ ద్వారా రిలేషన్‌షిప్‌పై క్లారిటీ ఇచ్చింది. మీ కోపాన్ని, చిరాకును భరించే వ్యక్తి మీ లైఫ్‌లో ఎవరు అంటూ క్యాప్షన్ పెట్టింది. అంతేకాకుండా రాహుల్‌ను ట్యాగ్ చేసింది. దీంతో అంతా కాబోయే భర్త తన కోపాన్ని, చిరాకును కంట్రోల్ చేసే వ్యక్తి అని చెప్పకనే చెప్పిందని అంటున్నారు. ఈ పోస్ట్ క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో అది చూసిన వారు కొందరు రిలేషన్‌షిప్‌ను కన్ఫార్మ్ చేసిందని చర్చించుకుంటుంటే.. మరికొందరు అప్పుడే కంగాట్స్ చెబుతున్నారు.

## ప్రభాస్ అభిమానుల ట్రోల్స్ దెబ్బకు క్షమాపణలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్‌లో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ క్రింద టిజి విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల నిర్మిస్తున్నారు.ఈ సినిమాలో నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహనన్, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. సినీ ప్రియులంతా ట్రైలర్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. టాలీవుడ్ డైరెక్టర్ కోన వెంకట్ ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ తప్పుగా పెట్టి ట్రోల్స్‌కు గురవుతున్నాడు.అసలు అందులో ఏముందంటే.. "ఇప్పుడే ది రాజా సాబ్ టీజర్ చూశాను. నన్ను నమ్మండి.. ఈ జానర్‌లో ఇండియాలోనే అతిపెద్ద బ్లాక్ బస్టర్‌గా ఈ సినిమా నిలవబోతోంది. ఇందులో ప్రభాస్ చాలా అద్భుతంగా నటించారు. డైరెక్టర్ మారుతి మీరు చాలా అద్భుతంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. చాలా అద్భుతమైన క్షణాలను నేను ఆస్వాదించాను. అటు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మీ నిర్మాణ విలువలు అసాధారణంగా, ఊహించని విధంగా ఉన్నాయి. 2026 జనవరి 9న ఇండియన్ బాక్సాఫీసు వద్ద ఒక సునామి సృష్టించబడుతోంది.. సిద్ధంకండి" అని రాసుకొచ్చాడు. దీంతో ఈ పోస్ట్ చూసిన ప్రభాస్ అభిమానులు టీజర్ కాదు అది ట్రైలర్ కావచ్చు అది కూడా గుర్తులేదా అని ట్రోల్స్ చేస్తున్నారు. దీంతో వెంటనే అప్రమత్తమైన కోనా వెంకట్ మరో ట్వీట్ చేశాడు. "దయచేయి నన్ను క్షమించండి.. టీజర్ కాదు ట్రైలర్ చూశాను" అని తప్పును సరి చేసుకున్నాడు. ప్రభాస్ అభిమానుల దాడికి భయపడిపోయిన కోన వెంకట్‌కు షాక్ తగిలినట్లు అయింది.


## షాకింగ్ లుక్‌లో దర్శనమిచ్చిన టాలీవుడ్ హీరో శర్వానంద్..




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ 'ఐదో తారీఖు' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత విభిన్న పాత్రలు ఎంచుకుంటూ ఫుల్ పాపులారిటీ దక్కించుకున్నాడు. పలు బ్లాక్ బస్టర్ హిట్స్ సాధించిన ఆయన కొద్ది కాలం ఇండస్ట్రీకి దూరం అయ్యాడు. ఈక్రమంలోనే రక్షిత అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. ఇక వీరికి ఓ కూతురు కూడా పుట్టింది. ఆ తర్వాత 'ఒకే ఒక జీవితం' చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాడు. ఇక ఆ తర్వాత వచ్చిన 'మనమే' అంతగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో పాటు 'శర్వా-36' చిత్రంలోనూ నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే.. తాజాగా, ట్విట్టర్ ద్వారా శర్వానంద్ కొన్ని ఫొటోలను షేర్ చేశాడు. ఇక ఇందులో చాలా బక్కగా కనిపించడంతో అంతా ఆయనకు ఏమైనా అనారోగ్య సమస్యలు వచ్చాయా? మానసిక వేదనకు గురవుతున్నాడా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది కాలంగా శర్వానంద్, రక్షిత దూరంగా ఉంటున్నట్లు పలు వార్తలు వైరల్ అవుతూ సోషల్ మీడియాను షేక్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ దూరం అయ్యారని పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈక్రమంలోనే శర్వా అలాంటి ఫొటోలు పెట్టడంతో భార్య దూరం అయిందని బాధపడుతూ అలా సన్నగా అయ్యాడని అంటున్నారు.

## నాకు గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నప్పుడు..

కునికా సదానంద్ .. ఒకప్పుడు తన నటన, ర్యాప్ సాంగ్స్‌తో బాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. నెగెటివ్ క్యారెక్టర్స్‌తోనూ మెప్పించి వావ్ అనిపించింది. ఆ తర్వాత కెరీర్ పీక్స్‌లో ఉన్న టైమ్‌లోనే సింగర్ కుమార్ సనుతో లివ్ ఇన్ రిలేషన్ పెట్టుకున్నట్లు చెప్పింది. 27ఏళ్ల వయసులో తను ఈ పని చేసినట్లు రీసెంట్ ఇంటర్వ్యూస్‌లో తెలిపింది. కుమార్ సను తన భార్యతో విడిపోయాక.. షూటింగ్ జరుతున్న సమయంలో ఆత్మహత్యకు యత్నించాడని.. ఆయనకు ఆ సమయంలో ఎమోషనల్‌గా మద్దతిచ్చానని.. తర్వాత అది లివ్ ఇన్‌గా మారిందని తెలిపింది. కానీ తాను ఈ రిలేషన్ విషయంలో సీరియస్‌గా ఉంటే.. సింగర్ మాత్రం తనను మోసం చేశాడని, మరో అమ్మాయితో ఎఫైర్ పెట్టుకున్నాడని చెప్పింది. ఆ తర్వాత అతని మొహం కూడా చూడాలనిపించలేదని బాధపడింది. ప్రస్తుతం హిందీ బిగ్ బాస్ 19లో కంటెస్టెంట్‌గా ఉన్న ఆమె క్యారెక్టర్ గురించి తోటి ఇంటి సభ్యులు కామెంట్స్ చేయడంతో వీకెండ్ కా వార్‌లో తన తల్లి గొప్పతనం గురించి చెప్పుకొచ్చాడు కొడుకు అయాన్. కొడుకులను కాపాడుకునేందుకు తల్లిగా ఆమె పడిన కష్టాల గురించి వివరించాడు. ఆ తర్వాత ఓ ఇంటర్వ్యూలో ఆమె క్యారెక్టర్ గురించి ప్రశ్నించగా.. ఈ వయసులో నాకు గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నప్పుడు.. తన తల్లి యుక్తవయసులో ఉన్నప్పుడు బాయ్ ఫ్రెండ్స్ ఉంటే తప్పేంటని ప్రశ్నించాడు. యుక్తవయసులో ఇదంతా సహజమని సపోర్ట్ చేశాడు.




## ఇలాంటి సినిమాకా హడావిడి చేశారు



మొన్నటి దాకా ఎవరూ పట్టించుకోని సినిమా హఠాత్తుగా మైత్రి సంస్థ డిస్ట్రిబ్యూషన్ తీసుకోవడంతో కాసింత వెలుగులోకి వచ్చింది. కిష్కిందపురి ఈవెంట్ లో సాయి ధరమ్ తేజ్ దీని గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడంతో మూవీ లవర్స్ ఒక లుక్ వేద్దామనుకున్నారు. అదే ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు. టైటిలే ఇంత వెరైటీగా ఉందంటే 100 నిముషాలు సింగల్ షాట్ లో ఏకధాటిగా తీసిన మూవీగా ప్రచారం జరగడంతో సినీ ప్రియులు ఆసక్తి చూపించిన మాట వాస్తవం. ఇంత హడావిడి జరిగింది కాబట్టే మార్నింగ్ షోలలో జనం కనిపించారు. సంధ్య థియేటర్ లో ఉదయం స్పెషల్ షో దాదాపు నిండిపోయింది.ఇంతా చేసిన హీరో కం దర్శకుడు సూపర్ రాజా ఆడియన్స్ సహనంతో ఫుట్ బాల్ ఆడుకున్నాడు. ఒక మధ్యతరగతి కుర్రాడు ఇండస్ట్రీకి వచ్చి నాని, రవితేజ లాగా ఏలాలనుకోవడం మంచి ఆలోచనే. కానీ క్రియేటివిటీకి కొన్ని కొలతలు ఉన్నాయి. ప్రేక్షకుల టికెట్ డబ్బులకు గౌరవం ఇవ్వాలి. అంతే కానీ నేను సింగల్ షాట్ లో తీశాను, డబ్బులన్నీ పెట్టాను అంటే సానుభూతి రాదు. ఇంతా చేసి కథలో ఏముందంటే ఇద్దరు స్నేహితులు బైక్ మీద ప్రయాణం చేస్తూ హైదరాబాద్ మొత్తం చుట్టేస్తారు. ఎందుకంటే జర్మనీ వెళ్ళబోతున్న ఒక అమ్మాయిని ఆపడానికి. కారణాలు తెలుసుకోవాలంటే థియేటర్ కు వెళ్లి తరించాల్సిందే. షో అయ్యాక జనాలు ఇస్తున్న ఫీడ్ బ్యాక్ వింటే సదరు సూపర్ రాజా మళ్ళీ ఇలాంటి సాహసం చేయకపోవచ్చనిపిస్తోంది. నేను మంచి కంటెంట్ ఇచ్చానని పదే పదే పదిసార్లు అరిచి చెప్పడం కాదు, ఒక్కసారైనా సినిమా చూసిన పబ్లిక్ అనుకోవాలి. కానీ సూపర్ రాజా ఒక్క శాతం కూడా ఆ ఛాన్స్ ఇవ్వలేదు.


## యూత్ హీరో రూటేందుకు మారుస్తున్నట్టు



కిరణ్ అబ్బవరం కొత్త సినిమా కె రాంప్ కు సంబంధించి ఇప్పటిదాకా రెండు టీజర్లు వచ్చాయి. యూత్ ఫుల్ గా ఉన్నాయి. తను ఇప్పటిదాకా ట్రై చేయని కొత్త కామెడీ టింజ్ ట్రై చేసిన కిరణ్ వెరైటీ టైమింగ్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. ఒక యుట్యూబ్ రివ్యూయర్ ని ఇమిటేట్ చేయడం దగ్గరి నుంచి అమ్మాయిల మీద వేసే జోకులు దాకా రకరకాల షేడ్స్ చూపించాడు. ఇదంతా బాగానే ఉంది కానీ కావాల్సినన్ని బూతులు జొప్పించడం యువతకేమో కానీ ఫ్యామిలీ ఆడియన్స్ కి కొంచెం ఎబెట్టుగా అనిపించేలా ఉంది. బూతుని నేరుగా వాడకుండా అది ఏ బూతో స్పష్టంగా అర్థమయ్యేలా డైలాగులు రాసుకున్నారు. ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే ఇలాంటి డబుల్ మీనింగ్స్ ఉంటే యూత్ ఎక్కువగా అట్రాక్ట్ అవుతారనే అంచనా ఏమైనా కిరణ్ లో ఉందేమో చూడాలి. ఒకవేళ అదే అయితే ఇది నిజం కాదని గుర్తించాలి. ఎందుకంటే ఇటీవలే విడుదలైన సెన్సేషన్ లిటిల్ హార్ట్స్ లో ఒకటి రెండు తప్ప ఎక్కడ అసభ్యత, ద్వందార్థాలు లేవు. క్లీన్ ఎంటర్ టైన్మెంట్ తో దర్శకుడు సాయి మార్తాండ్, హీరో మౌళి మెప్పించారు. కానీ కె రాంప్ దానికి పూర్తి విభిన్నంగా అనిపిస్తోంది.

కథ పరంగా సింపుల్ గానే అనిపిస్తోంది. కేరళకు చదువు కోసం వెళ్లిన ఓ అల్లరి కుర్రాడు అక్కడి అమ్మాయిని ప్రేమించి ఏం చేశాడనే పాయింట్ మీద రూపొందించారు. ఫ్లాపులను పక్కనపెడితే ఎస్ఆర్ కళ్యాణ మండపం, సమ్మతమే, వినరో భాగ్యము విష్ణు కథ, క ఇలా ఒక ఫ్లోలో క్లీన్ ఎంటర్ టైన్మెంట్ తో వెళ్తున్న కిరణ్ అబ్బవరం కేవలం ట్రెండ్ ని ఫాలో అవుతూ టార్గెట్ ఆడియన్స్ కోసం రూటు మార్చాడా లేక తనలో మరో కోణం కూడా ఉందని నిరూపించుకోవడానికి ఇలా చేశాడా అనేది వేచి చూడాలి. వచ్చే నెల 18 విడుదల కాబోతున్న కె రాంప్ కు పోటీగా సిద్ధూ జొన్నలగడ్డ తెలుసు కదా వస్తోంది. అదేమో సాఫ్ట్ ట్రయాంగిల్ లవ్ స్టోరీ. కె రాంప్ ఏమో ఊర మాస్ సరదా ప్రేమకథ. కిరణ్ అబ్బవరంకు దిల్ రుబా చేసిన గాయం మానాలంటే కె రాంప్ ఓ రేంజ్ లో హిట్టవ్వాల్సిందే.

## కాంతార మౌనాన్ని ఏ కోణంలో చూడాలి



అక్టోబర్ 2 విడుదల కాబోతున్న కాంతార చాప్టర్ 1 ది లెజెండ్ చేతిలో ఇంకో పన్నెండు రోజులు మాత్రమే ఉన్నా ప్రమోషన్లు ఊపందుకోకపోవడం పట్ల అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పోనీ వాయిదా ఏమైనా ఉందా అంటే ఆ డౌట్ అక్కర్లేదనేలా ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైపోయాయి. కర్ణాటకలో టికెట్ రేట్లను గరిష్టంగా 200 రూపాయలకు పరిమితం చేయడం గురించి కోర్టుకు వెళ్లిన హొంబాలే ఫిలిమ్స్ అక్కడి ఫిలిం ఛాంబర్ నుంచి వ్యతిరేకతను ఎదురుకోవడం ఊహించని పరిణామం. ఆన్ లైన్ వేదికగా శాండల్ వుడ్ ఫ్యాన్స్ ఇలా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వచ్చే వారం వెల్లడి కాబోతున్న తీర్పు కనక అనుకూలంగా రాకపోతే కాంతార నిర్మాతలు ఏం చేస్తారనేది పెద్ద సస్పెన్స్ గా మారింది. నిర్మాత కం హీరో రిషబ్ శెట్టికి ఇదంతా పట్టించుకునే టైం లేదు. చివరి దశ పనుల్లో చాలా బిజీగా ఉన్నాడు. ప్రత్యేకంగా పబ్లిసిటీ చేయకపోయినా తన సినిమా ఖచ్చితంగా భారీ ఓపెనింగ్స్ తీసుకొస్తుందనే నమ్మకం తన సన్నిహితుల దగ్గర వ్యక్తం చేస్తున్నాడట. తల మీద విపరీతమైన హైప్ ఉన్న ఓజిని పెట్టుకుని కాంతార ఇంత నిమ్మళంగా ఉండటం అంతుచిక్కని విషయం. మొదటి భాగానికి ప్రచారం చేయకపోయినా పర్వాలేదు కానీ ఇప్పుడీ సీక్వెల్ కి హడావిడి చేయడం చాలా అవసరం. ట్రైలర్ ని సోమవారం రిలీజ్ చేస్తున్నారు కాబట్టి అది ఎలా ఉందనే దాని మీద హైప్ ఆధారపడి ఉంటుంది. తెలుగు రాష్ట్రాల హక్కులకు వంద కోట్ల దాకా డిమాండ్ చేశారనే టాక్ వచ్చింది. ఇప్పుడది డెబ్భై కోట్ల దగ్గర క్లోజ్ అవ్వొచ్చని ఇన్ సైడ్ టాక్. మైత్రి హక్కులు తీసుకున్నా ఎంత మొత్తమనేది అఫీషియల్ గా బయటికి రాలేదు.

# తెలంగాణ రైతు విప్లవం ఒక మార్గదర్శకం

**- మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రైతన్న పోరాటం ఒక చారిత్రాత్మకమని మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ మేడ్చల్ మండల కమిటీల ఆధ్వర్యంలో "రాజులు %-% సైన్యాల దాడి, తెలంగాణ అసలైన స్వాతంత్ర్య యోధులు: రైతులు %-% దోపిడీ, సామంత వ్యతిరేక పోరాటం" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దమే కిరణ్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తిక్ అధ్యక్షతన వహించారు. విజేతలకు బహుమతులను మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటాల చారిత్రక ప్రాధాన్యతను గుర్తుచేశారు. రాజులు, సైన్యాలు మాత్రమే స్వాతంత్ర్య యోధులు కాదని, నిజానికి భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజమైన విప్లవ పోరాటాలు సాగించారని వివరించారు. నేటి కాలంలో ఆ రైతు విప్లవ వారసత్వం, కమ్యూనల్ రాజకీయాల చేతిలో వక్రీకరించబడుతోందని, అది ఒక ఆందోళనకరమైన పరిస్థితి అని పేర్కొన్నారు. నిజమైన విప్లవ చరిత్రను విద్యార్థులు తెలుసుకొని, ఆ పోరాటాల నుండి ప్రేరణ పొంది, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు అవినాష్ మాట్లాడుతూ వ్యాసరచన పోటీలు విద్యార్థుల్లో చరిత్రపైన అవగాహన పెంచడానికి, అలాగే నిజమైన యోధుల వారసత్వాన్ని తెలుసుకోవడానికి ఒక సాధనంగా ఉంటాయని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తిక్ మాట్లాడుతూ తెలంగాణ రైతు విప్లవం మనకు కేవలం చరిత్ర కాదు, నేటికీ మార్గదర్శకమని, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి పోరాట స్ఫూర్తిని కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భాగత్, శ్యామ్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ రావ్, మేడ్చల్ మండల అధ్యక్షులు రాకేష్, మండల కార్యదర్శి బాలకిరణ్, నాయకులు గణేష్, సీఐటీయూ మండల నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పర్వదినానికి ఏర్పాట్లు పూర్తి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** నేటి నుంచి ప్రారంభం అయ్యే బతుకమ్మ పర్వదినానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. నేటి నుండి చిన్న బతుకమ్మ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఎందుకోసం మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, ఎల్లంపేట, గుండ్ల పోచంపల్లి, షామీర్పేట్, తూంకుంట అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాలలో ని కూడలిలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. ఆయా గ్రామాలలోని కూడలిలో బతుకమ్మ ఆడుకునేందుకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లను చిత్తడిగా మారడం మున్సిపల్ అధికారులు రోడ్లను చదను చేసి మహిళలు బతుకమ్మ ఆడుకునే వీలుగా తయారు చేశారు. నేటి నుండి తొమ్మిది రోజుల పాటు చిన్న బతుకమ్మ ఆడనున్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల చెరువులు కుంటలు నీటి వరదతో నిండుకుండలా దర్శనమిస్తుండడంతో బతుకమ్మలను చెరువులో వేసుకునే అవకాశం ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు అనుగుణంగా మున్సిపల్ అధికారులు సైతం చెరువులు కుంటల వద్ద బతుకమ్మలు వేసే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ సంవత్సరము వాతావరణం సహకరిస్తే ఆనందంగా బతుకమ్మలను ఆడుకునే వీలుగా మహిళా మణులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పాఠశాలలకు సెలవులు ఇవ్వడం వల్ల తమ పుట్టింటికి వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు.

## పెన్షన్లు పెంచాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపల్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగులకు రూ.6 వేలు పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ. 4 వేలు పెంచాలని ఎమ్మార్పీఎస్ నేతలు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి కీ వినతి పత్రం అందజేశారు. ఇదేవిధంగా పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15 వేలు ఇవ్వాలని నూతనంగా పింఛన్లు దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ ఇంచార్జ్ డబిల్ పురం పరశురాం మాదిగ, ఎర్రవల్లి బాల నరసింహ మాదిగ, జీడిపల్లి రామకృష్ణ, మల్లేష్, శ్రీను, ధీరజ్, మహిళలు పాల్గొన్నారు.

# ముగిసిన 36 గంటల జాతీయ స్థాయి హాకథాన్



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మ గూడా లోని సెంట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 36 గంటలపాటు నిరవధికంగా జరిగిన జాతీయ స్థాయి హాకథాన్ స్పెకతోన్ 2025 శనివారం ముగిసింది. దేశవ్యాప్తంగా 60 బృందాలు పాల్గొన్న ఈ పోటీలో విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలను ఆవిష్కరించారు. మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్ ఎస్ ఆర్ ఐ టి కళాశాలకు చెందిన టీం వండర్స్ దక్కించుకుంది. రెండవ బహుమతి మహారాష్ట్రలోని శారదా ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కు చెందిన టీం నెక్సస్ గెలుచుకుంది. మూడవ బహుమతి తెలంగాణలోని సి ఎం ఆర్ కాలేజీ కు చెందిన టీం స్టెల్లార్ సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ ఎస్ ఐ సి డిప్యూటీ మేనేజర్ రాజీవ్‌నాథ్,సుప్రజా సంతోష్ చాలువాడి,సుప్రజ టెక్నాలజీస్ సీఈవో అక్షయ్ ఠాకూర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చూపిన ప్రతిభను అభినందించి, ఈ తరహా పోటీలు దేశానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. రామస్వామి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా. టీ. సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ టీ. అనురాగ్ రెడ్డి, సెక్రటరీ టీ.వి. రెడ్డి, సిఎస్సి హెచ్ ఓ డి డా. ఎస్. శాంతి పాల్గొని విద్యార్థులను అభినందించారు. స్పెకతోన్ 2025 విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ, జాతీయ స్థాయి సాంకేతిక వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# బతుకమ్మ సంబరాలు



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 20: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడులో శనివారం మహిళా ఉపాధ్యాయురాలు, బాలికలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సీనియర్ సహో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావుని ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. తదుపరి శ్రీరామ్ శెట్టి శ్రీనివాసరావు తాను చదువుకున్న పాఠశాలకు వితరణగా బ్లూటూత్ మైక్ సెట్ను పాఠశాలకు డొనేట్ చేయడం జరిగినది అందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలియజేశారు శ్రీనివాసరావుకి పాఠశాల మీద ఉన్న మమకారం ప్రేమ గౌరవం ఆప్యాయత అనురాగాన్ని పిల్లల మధ్య తను ఆనంద భాష పాలతో తన సంతోషాన్ని వెల్లబుచ్చారు మరి కొద్ది రోజు మరి కొన్ని నెలల్లో రిటైర్మెంట్ కాబోతున్న తరుణంలో మరి వారు సబ్జెక్టులలో గత ఐదు సంవత్సరాల నుండి మ్యాచ్ సబ్జెక్టులో 100 కి 100శాతం ఫలితాలు సాధిస్తూ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తనకు పాఠశాల మీద ఉన్న మమకారాన్ని చాటుతున్నారు. బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా అందరూ కలిసి ఘనంగా సన్మానించి తదుపరి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య తెలియజేసినారు

## నూకలమర్రి లో విప్ ఆది కృషితో

# బోరు మోటార్లు మంజూరు

**- కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షులు : వకులాభరణం శ్రీనివాస్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ రూరల్ మండలం, నూకలమర్రి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించిన రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళభరణం శ్రీనివాస్ ఈ సమస్యను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే నిధుల నుండి రూ.1,50,000 విలువ గల బోరు మోటారు మంజూరు చేయించారు. అలాగే, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మోటారు రిపేర్ అవసరాన్ని తెలుసుకొని, రూ.60,000 విలువ గల కొత్త మోటారును కూడా మంజూరు చేశారు. అడిగిన వెంటనే మంజూరు చేసిన చర్యకు గ్రామ ప్రజలు,ఎస్సీ కుల సంఘం సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, మాజీ ఎంపిటిసిలు బొడ్డు రాములు, అంజనీ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్, బొడ్డు నారాయణ, ఈర్య నాయక్, సామల రాజు, మాదిగ సంఘం అధ్యక్షులు రోమాల ఆశయ్యా, కమలాకర్, ఉపాధ్యాయులు సదానందం, ప్రసాద్, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దసరా - నవరాత్రుల - బతుకమ్మ సందర్భంగా విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న రాజన్న క్షేత్రం




**వేములవాడ ( ప్రశ్న న్యూస్)** దసరా నవరాత్రులు,బతుకమ్మ పండుగ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణాలు మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించబడి విరాజిల్లుతున్నాయి. భక్తులు, ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఆలయ అధికారులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రమాదేవి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. శ్రీ దేవి నవరాత్రోత్సవాలు 22.09.2025 సోమవారం నుండి 02.10.2025 గురువారం వరకు (11) రోజులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఆర్జిత సేవలైన నిత్య కళ్యాణములు, మహా లింగార్చన, శ్రీ సత్యనారాయణ వ్రతములు, ఆకులపూజలు, పల్లకి సేవలు నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అభిషేకములు, అన్నపూజలు మాత్రం సమయానుకూలంగా నిర్వహించబడునని మరియు 01.10.2025 (మహర్నవమి): తెప్పోత్సవం,02.10.2025 (విజయ దశమి): అంబారి సేవ, శమీ పూజలు ఉన్నందున, ఈ రెండు రోజుల్లో పెద్ద సేవ టికెట్లు కూడా నిలిపివేయబడతాయని, భక్తులు గమనించగలరని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.

నవరాత్రుల సందర్భంగా రోజూ వారీగా అమ్మవారి అలంకారముల వివరములు (2025),22-09-2025: శైలపుత్రీ దేవి అలంకారం

23-09-2025,బ్రహ్మచారిణి అలంకారం

24-09-2025: చంద్రఘంటా దేవి అలంకారం

25-09-2025: కూష్మాండ దేవి అలంకారం

26-09-2025: కూష్మాండ దేవి అలంకారం

27-09-2025: స్కందమాత అలంకారం

28-09-2025: కాత్యాయినీ దేవి అలంకారం

29-09-2025: కాళరాత్రి దేవి అలంకారం

30-09-2025: మహాగౌరీ దేవి అలంకారం (దుర్గాష్టమి)

01-10-2025: సిద్ధిదాత్రి దేవి అలంకారం (మహర్నవమి)

02-10-2025: శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం - లిపాలవెల్లిలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారములి (విజయదశమి)

# మట్టిలో మాణిక్యాలు

## కంటోన్మెంట్లో యువకిశోరాలు

**- ఆదర్శవంతమైన పాఠశాలలే లక్ష్యం :**

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఇటీవల వార్డు ఏడులో లాల్ బజార్ ప్రభుత్వ బాలికల ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చిన విషయం అందరికి తెలిసిందే! స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలోనే పాఠశాలలో కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. తాను ఇచ్చిన హామీ ప్రకారం మొదటి విడతగా 20 లక్షల రూపాయలను మంజూరు చేయించి నిన్న శనివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ పాఠశాలకు వెళ్లి విద్యార్థినులకు స్పోర్ట్స్ కోర్ట్,మధ్యాహ్న భోజనం చేయడానికి షెడ్డు( మిడ్ డే మీల్స్ షెడ్),మినరల్ వాటర్ ప్లాంట్,డిజిటల్ క్లాస్ ల కోసం టి.వి,సాంస్కృతిక కార్యక్రమాల కోసం స్టేజ్, సోలార్ సిస్టమ్,ప్రహరీ గోడ నిర్మాణం తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి భూమి పూజ చేశారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శవంతంగా నిలవడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తమ విద్యను అభ్యసించడానికి ఎన్ని నిధులైనా తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య పై ఉన్న మక్కువతో విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నారు. విద్య కోసం ఎన్ని నిధులైనా ఇవ్వడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగినేని సరిత, మురళీ ముదిరాజ్,భవాని తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

### యువత క్రీడల్లో రాణించాలి

**- ఎమ్మెల్యే శ్రీ గణేష్....**

బొల్లారం ఎనిమిదో వార్డు కంటోన్మెంట్ పబ్లిక్ గ్రౌండ్స్ లో గార్డెన్ ఫుట్ బాల్ క్లబ్(జీఎఫ్సీ) ఆధ్వర్యంలో ఛాంపియన్స్ కప్ సీజన్-1 టోర్నమెంట్ ను నిన్న శనివారం నిర్వహించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఫైనల్ మ్యాచ్ ను తిలకించి టోర్నమెంట్ విన్నర్స్ బ్రాలర్స్ టీం కు ట్రోఫీ తో పాటు 10 వేల నగదు బహుమతి,రన్నర్స్ బ్లూ ఫ్లేస్ టీంకు ట్రోఫీతో పాటు 5 వేల నగదు బహుమతులతో పాటు ఉత్తమ ప్లేయర్,ఉత్తమ స్ట్రైకర్,ఉత్తమ డిఫెండర్ ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని,క్రీడలు ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,యువత చెడు మార్గంలో వెళ్ళకుండా ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నన్ నర్సింహన్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదిర్వన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి,

రెడ్డి,రామ్,ప్రేమ్,హయత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యపై అధికారులు దృష్టి సారించాలి

**నాచారం(ప్రశ్న న్యూస్)** ఈటల రాజేందర్ ఎంపీగా గెలిచిన తరువాత, తన ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా నాచారం లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించినందుకు బిజెపి నేతలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. నాచారం డివిజన్ అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో బీజేపీ నేతలు మాట్లాడుతూ నాచారం డివిజన్‌లో అత్యంత కీలక సమస్య అయిన ఎచ్ ఏం టి నుండి హబ్సిగూడ వరకు ట్రాఫిక్ సమస్యపై పలుమార్లు ఎంపీ ఈటెల దృష్టికి తీసుకెళ్లామని, స్పందించిన ఎంపీ ఈటెల రోడ్డు వెడల్పు కోసం ఐ ఐ సి టి డైరెక్టర్ కు లేఖ రాశారని తెలిపారు. ఐ ఐ సి టి అధికారులు రోడ్డు వెడల్పు విషయంపై జిహెచ్ఎంసి కి లేఖ పంపిన ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన పురోగతి లేదని తెలిపారు. ఇటీవల ఎంపీ ఈటెల జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చిన జిహెచ్ఎంసి కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి, నాచారం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణలో కాంగ్రెస్‌కు కష్టమేనా.?

## - సంచలన సర్వే రిపోర్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఉప ఎన్నికలు రాబోతున్నాయా, ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఏ పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుంది.? అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుందా ప్రతిపక్ష పార్టీ తన స్థానాలను నిలుపుకుంటుందా, ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం లభించింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అయితే ఈ వ్యవహారంపై గులాబీ పార్టీ ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్లడం ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించడం స్పీకర్ కు నోటీసులు ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్పీకర్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. ఫలితంగా వారంతా కూడా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని స్పీకర్ కు సమాధానం చెప్పారు. అయితే ఆ పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని భారత రాష్ట్ర సమితి ఆరోపిస్తోంది. వారి స్థానాలలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని స్పష్టం చేస్తోంది. ఎలాగూ ఆ పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారు కాబట్టి ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని మరి కొంతమంది అంటున్నారు.

ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఆ 10 స్థానాలలో ఎవరు గెలుస్తారు అనే విషయం ఆసక్తికరంగా మారింది. ఇటీవల జూబ్లీహిల్స్ శాసనసభ సభ్యుడు మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూసిన నేపథ్యంలో ఆ స్థానానికి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. ఆ ఎన్నికలో గులాబీ పార్టీ నుంచి గోపీనాథ్ సతీమణిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ కు టికెట్ ఖరారు అయిందని తెలుస్తోంది. బిజెపి నుంచి ఎవరు పోటీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ తోపాటు ఆ పది నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగితే జగిత్యాల, గద్వాల స్థానాలలో మాత్రమే కాంగ్రెస్ గెలుస్తుందని ఓ సర్వే లో తేలింది. ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో ఈ సర్వే కు సంబంధించిన విషయాలు వెల్లడయ్యాయి. వాస్తవానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్, గులాబీ పార్టీల మధ్య హెూ రాహెూరీగా పోరు జరుగుతుందని తెలుస్తోంది.

ఆ పోరులో గులాబీ పార్టీకి కాస్త అడ్వాంటేజ్ ఉంటుందని తెలుస్తోంది. మాగంటి గోపీనాథ్ కు ఉన్న చరిష్మా ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీకి తోడ్పడుతుందని సమాచారం. అయితే గతంలో ఇదే స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున నవీన్ యాదవ్ పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి ఎలాగైనా గెలుస్తానని ఎమ్మెల్యేగా శాసనసభలో అడుగు పెడతానని నవీన్ యాదవ్ చెబుతున్నారు. నవీన్ యాదవ్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రంగంలోకి దిగారు. అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ పదవిని కేటాయించి, నవీన్ యాదవ్ కు లైన్ క్లియర్ చేశారు. తద్వారా జూబ్లీహిల్స్ లో పోటీకి సిద్ధమని సంకేతాలు ఇచ్చారు. ఎన్నికలు అన్నాక అనేక సర్వేలు బయటికి వస్తాయి. ఎవరికి తోచింది వారు చెబుతుంటారు. ఈ సర్వేలు నిజం కావాలని లేదు. అలాగని అబద్ధం అవుతాయని కూడా లేదు. అంతిమంగా ప్రజలు మాత్రమే ఎన్నికల్లో విజేతలను నిర్ణయించగలరు.

### నటనా వైవిధ్యానికి, ప్రతిభకు

# నిలువుటద్దం మోహన్ లాల్

**- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పట్ల ప్రధాని మోదీ అభినందనలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతీయ చలనచిత్ర రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన ప్రముఖ నటుడు మోహన్‌లాల్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనను అభినందిస్తూ, మోహన్‌లాల్ ప్రతిభకు, నటనలో వైవిధ్యానికి నిలువుటద్దం అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, దశాబ్దాలుగా సాగిన మోహన్‌లాల్ కళా ప్రస్థానం ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. మలయాళ సినిమా, నాటకరంగంలో ఆయన ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం మలయాళానికే పరిమితం కాకుండా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో కూడా ఆయన అత్యుత్తమ నటనను ప్రదర్శించారని గుర్తుచేశారు. కేరళ సంస్కృతి పట్ల మోహన్‌లాల్‌కు ఉన్న నిబద్ధత ప్రశంసనీయమని ప్రధాని మోదీ తెలిపారు. సినిమా, నాటకరంగం వంటి విభిన్న మాధ్యమాల్లో ఆయన ప్రదర్శించిన అద్భుతమైన ప్రతిభ నిజంగా స్ఫూర్తిదాయకమని అన్నారు. మోహన్‌లాల్ సాధించిన విజయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని ప్రధాని ఆకాంక్షించారు.

# పంచాయతీల్లో సంస్కరణలకు శ్రీకారం

## - పట్టణ స్థాయి ప్రగతి దిశగా అడుగులు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫుల్ ఫోకస్ పెట్టారు. గ్రామ పంచాయతీల్లో పట్టణ స్థాయి సౌకర్యాల కల్పన లక్ష్యంగా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం కలలను సాకారం చేస్తూ ప్రతి పల్లెలో మౌలిక వసతులు మెరుగుపరచే దిశగా పంచాయతీ కార్యాలయాల్లో పౌర సేవలు సత్వరమే సక్రమంగా అందేలా పాలన వ్యవస్థను పునర్వ్యవస్థీకరణ చేయబోతున్నారు.అందుకోసం గతంలో ఉన్న లోపభూయిష్ట విధానాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు.

### దాదాపు 50ఏళ్ల నాటి సిబ్బంది నమూనాకు మార్పుచేర్పులు

గ్రామ పంచాయతీల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుంది అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆర్థిక వెనుకబాటు, లోపభూయిష్టమైన పరిపాలన వ్యవస్థలు పంచాయతీల ప్రగతికి అవరోధాలుగా మారాయి అని అన్నారు. 48 ఏళ్ల క్రితం ఉన్న సిబ్బంది నమూనాయే ఇప్పటికీ అమల్లో ఉందని గతంలో అమలు చేసిన క్లస్టర్ విధానంలో కూడా ఇబ్బందులు ఉన్నాయి. ఈ విధానాల్లో సమూల మార్పులు తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాల్సిన బాధ్యత పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖపై ఉంది అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

### గ్రేడ్లు నిర్ణయానికి ఆదాయమే ప్రాతిపదిక కాదు

గతంలో ఆదాయాన్ని ఆధారంగా చేసుకుని పంచాయతీలకు గ్రేడ్లు నిర్ణయించే వారు. ప్రస్తుతం మనం జనాభా, మండల కేంద్రం, గిరిజన, గిరిజనేతర ప్రాంతం, ఆదాయం అనే అంశాలను విశ్లేషించుకుని పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించబోతున్నారు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.'ప్రతి పంచాయతీకి కార్యదర్శి స్థాయి అధికారి నుంచి ప్రతి స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉంటారు. ప్రస్తుత క్లస్టర్ విధానంలో రెండు మూడు గ్రామ పంచాయతీల బాధ్యతలను ఒక సెక్రటరీ నిర్వహిస్తున్నారు. నూతన విధానంలో ప్రతి పంచాయతీకి గ్రేడ్ల వారీగా సెక్రటరీ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### మొదటి రోజు నుంచే పంచాయతీల్లో సంస్కరణలు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచి పంచాయతీల్లో వెలుగులు నింపేలా పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. గత ప్రభుత్వంలో కోల్పోయిన సర్పంచుల గౌరవం నిలబెట్టేలా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని గణనీయంగా పెంచారు. మైనర్ పంచాయతీలకు ఇచ్చే మొత్తాన్ని రూ.100 నుంచి రూ. 10,000, మేజర్ పంచాయతీలకు రూ.250 నుంచి రూ.25,000కు పెంచామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి రికార్డు సృష్టించారు. కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు గత ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించుకుని పంచాయతీల్లో డబ్బులు లేకుండా చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15వ ఆర్థిక సంఘం నిధులు ఎప్పటికప్పుడు పంచాయతీల ఖాతాల్లో వేస్తున్నాం అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.




### రికార్డు స్థాయిలో పదోన్నతులు

ఇదిలా ఉంటే పంచాయతీరాజ్ గ్రామాణాభివృద్ధి శాఖలో పదోన్నతుల వ్యవహారం ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంది. ఉద్యోగుల సమస్యను ఎంతో సామరస్యపూర్వకంగా పరిష్కరించాం అని పవన్ కల్యాణ్ తెలిపారు.10 వేల మందికిపైగా ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించినట్లు పేర్కొన్నారు. పంచాయతీల్లో ప్రగతి పరుగులు తీయాలి. అందుకోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూర్బన్ పథకం సహకారంతో ప్రతి పంచాయతీలో మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

### పురాణిపేట ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్

# తిరుపతి సస్పెండ్

**- విద్యార్థులను కూలీలుగా మార్చిన వైనం**

**- స్పందించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**





**జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)** జగిత్యాల పట్టణంలోని పురాణిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ట్రాక్టర్లో బెంచీలు తరలించారన్న విషయం వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి రాము, జగిత్యాల పురాణిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. తిరుపతిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

# ఆర్ఎంపీ క్లినిక్లపై ఆకస్మిక దాడులు

**- ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేయరాదు**

**- హెచ్చరించిన జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ సైదులు**











**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** సెప్టెంబర్ 20, ఇష్టానుసారంగా సాగుతున్న ఆర్ఎంపీల క్లినిక్లపై శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తే ప్రజల ప్రాణాలకు ప్రమాదమని, ప్రభుత్వం తీసుకున్న మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆర్ఎంపీలను హెచ్చరించారు. ఆర్ఎంపీల ఇస్టారాజ్యానికి చర్యలేవంటు "ప్రజాప్రశ్న" దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందిస్తూ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు శనివారం మండలకేంద్రంలోని ఆర్ఎంపీలు, క్లినిక్ లపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ ఎంపీ లతో మాట్లాడుతూ. అర్హతకు మించి యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్లు వాడరాదని, జ్వరంతో వచ్చే రోగులకు ఒక రోజు మాత్రమే ప్రాథమిక చికిత్స అందించి రెండో రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, గర్భిణీలకు, రెండు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు వైద్యం అందించకూడదని స్పష్టం చేశారు. జ్వర లక్షణాలతో బాధపడే వ్యక్తుల సమాచారం తక్షణమే ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి అందించాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన లేకుండా అధిక డోసులు వాడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

### దాడులు పసిగట్టి క్లినిక్ లు మూసివేత..

జూలూరుపాడు మండల కేంద్రంలో ఆర్ఎంపీల ఫస్ట్ ఎయిడ్ సెంటర్లపై వైద్య ఆరోగ్య శాఖ భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు ఆకస్మిక దాడులు నిర్వహించారు, ఆర్ఎంపి క్లినిక్లను వైద్యులు పరిశీలిస్తుండగా ఎదురుగా ఉన్న ఆర్ఎంపీ తన క్లినిక్ లో లేకుండా వెళ్ళిపోయిన సంఘటన చోటుచేసుకుంది, మరో ఆర్ఎంపీ వైద్యురాలు ఏకంగా క్లినిక్ మూసివేయడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు వైద్యం చేస్తున్నారు కాబట్టే దాడులు పసిగట్టి వెళ్లిపోయారని లేకుంటే 24 గంటలు తెరిచి ఉంచే క్లినిక్ లు ఎందుకు మూసివేస్తారని ఇలాంటి క్లినిక్లపై దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా ఆకుల సంజయ్ రెడ్డి నియామకం

**- నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ**




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా ఆకుల సంజయ్ రెడ్డిని నియమిస్తున్నట్లు, రాష్ట్ర కమిటి తీర్మానించడమైనది అని రాష్ట్ర అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నందుకు, ప్రభుత్వం సంస్కరణలు స్కీమ్స్ ప్రజలకు వార్త పత్రిక ద్వారా తెలియపరుస్తున్నారుఅదేవిధంగా ప్రజారోగ్యం, ప్రజా సంక్షేమం, జర్నలిస్టుల సంక్షేమం గురించి కృషి చేస్తున్నందుకు గాను, ఆకుల సంజయ్ రెడ్డిని జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా నియమిస్తున్నట్లుతెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588